అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 533 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 25- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/



# వారంలో విస్తరణ

-రాష్ట్ర మంత్రివర్గంలోకి నలుగురికి అవకాశం
-రేసులో సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్, వివేక్, వాకిటి శ్రీహరి
-పలువురి శాఖల్లోనూ భారీగా మార్పులు!
-ఏఐసీసీ పెద్దలతో రేవంత్, భట్టి, మహేశ్, ఉత్తమ్ భేటీ
-ఖర్గే, రాహుల్, వేణుగోపాల్‌తో 2 గంటల పాటు చర్చలు
-క్యాబినెట్‌పై ఇదే చివరి భేటీ అంటున్న మహేశ్ కుమార్
-లంబాడాల నుంచి ఒకరికి డిప్యూటీ స్పీకర్ అవకాశం?

న్యూఢిల్లీ, మార్చి 24: తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ కూర్పు పూర్తయే అవకాశముందని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్

## 2లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం



-అవన్నీ త్వరలోనే వాస్తవరూపం దాలుస్తాయి.. యువతకు 91 వేల ఉద్యోగాలు లభిస్తాయి
-బీఆర్ఎస్ హయాంలో పడిపోయిన ఐటీ ఎగుమతులు.. మేం వచ్చాక పెరిగాయి
-మూసీ సుందరీకరణ కాదు.. పునరుజ్జీవం
-శాసనసభలో మంత్రి శ్రీధర్‌బాబు



## పంట నష్టపోయిన రైతులకు పరిహారం

-తుమ్మల

అకాల వర్షాలు, వడగళ్ల వానలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జీరో అవర్‌లో పలువురు సభ్యులు మాట్లాడుతూ.. అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని కోరారు. దీనిపై మంత్రి తుమ్మల కలుగజేసుకుని..



## నేను మీ స్నేహితుడ్ని.. కాదు అన్నవి!

-సభలో కూనంనేని వ్యాఖ్యలకు సీతక్క బదులు

హైదరాబాద్, మార్చి 24 : అసెంబ్లీలో పద్దులపై చర్చ సందర్భంగా పంచాయతీ కార్మికుల సమస్యలు, ఇతర అంశాలపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు గత నాలుగైదు నెలలుగా జీతాలు అందడం లేదన్నారు.



## న్యాయవాది దారుణ హత్య

-ప్రియురాలి చిరునామా చెప్పడం లేదని ఘాతుకం
-అందరూ చూస్తుండగానే కత్తితో దాడిచేసిన నిందితుడు
-హైదరాబాద్‌లోని ఐఎస్ సదన్‌లో ఘటన
-మృతుడు ఇజ్రాయెల్.. మహేశ్వరం కాంగ్రెస్ నేత



## ధాన్యం కొనుగోలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతాం

-మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, తిప్పర్తి, మార్చి 24: ధాన్యం కొనుగోలులో జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, తిప్పర్తి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

## కేసీఆర్? వెంటే మేమంతా.

-బీఆర్ఎస్ పాలనలోనే మా గ్రామం సుభిక్షం!
-25 వసంతాల ఆవిర్భావ సభకు ఊరంతా తరలి వెళ్తాం
-స్పష్టం చేసిన ఆదిలాబాద్ జిల్లా ముఖరా-కె గ్రామ ప్రజలు
-ఓరుగల్లు సభ నిర్వహణ ఖర్చులకు రూ.1,02,003 విరాళం
-పంట చేనులో మాజీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



## స్పీకర్ తేల్చాకే..!

-అప్పటిదాకా న్యాయస్థానాల జోక్యం కుదరదు
-ఇందుకు అనుగుణంగా అనేక తీర్పులున్నాయి
-అనర్హత కేసులో చట్టాన్ని పాటిస్తున్న స్పీకర్
-పిటిషనర్లే దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారు
-స్పీకర్‌ను ఆశ్రయించిన వెంటనే కోర్టుకెక్కారు
-వారి స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టేయండి
-అసెంబ్లీ కార్యదర్శి కౌంటర్ దాఖలు
-అనర్హత పిటిషన్‌పై నేడు సుప్రీం విచారణ



# 2లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం

**-అవన్నీ త్వరలోనే వాస్తవరూపం దాలుస్తాయి.. యువతకు 91 వేల ఉద్యోగాలు లభిస్తాయి**

**-బీఆర్ఎస్ హయాంలో పడిపోయిన ఐటీ ఎగుమతులు.. మేం వచ్చాక పెరిగాయి**

**-మూసీ సుందరీకరణ కాదు.. పునరుజ్జీవం**

**-శాసనసభలో మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్, మార్చి 24, : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పారిశ్రామిక, ఐటీ రంగంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని ఆ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. అవన్నీ వాస్తవరూపం దాల్చనున్నాయని, ఫలితంగా దాదాపు 91 వేల ఉద్యోగాలు కల్పించనున్నామని చెప్పారు. టీజీ-ఐపాస్ గణాంకాల ప్రకారం ఇప్పటికే కొత్తగా 2,332 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చామన్నారు. వీటి ద్వారా రూ.23,608 కోట్ల పెట్టుబడులు రాగా, 69,900 ఉద్యోగ అవకాశాలు అభిస్తాయని పేర్కొన్నారు. సోమవారం శాసనసభలో పరిశ్రమలు, ఐటీ, పురపాలక శాఖలకు సంబంధించి చర్చలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఐటీ ఎగుమతులు 31 శాతం నుంచి 11 శాతానికి పడిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎగుమతులు ఎంత ఉన్నాయనేది త్వరలో రాబోయే ప్రగతి నివేదికలో తెలుస్తుందన్నారు. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 26 శాతంగా ఉన్నాయని వెల్లడించారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ఏడాదిలో రూ.36 వేల కోట్ల పెట్టుబడులతో దాదాపు 140కి పైగా కొత్త ప్రాజెక్టులను ఆకర్షించామని తెలిపారు. వీటిలో రూ.17 వేల కోట్లతో పలు ఫార్మా సంస్థలతో ఒప్పందాలు కూడా చేసుకున్నామని చెప్పారు.

### కలెక్టర్‌ను చంపాలనుకున్నారు

రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని తాము ప్రయత్నిస్తుంటే.. బీఆర్ఎస్ వాళ్లు మాత్రం కలెక్టర్‌నే చంపించేందుకు ప్రయత్నించారని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. మూసీపై తమ ప్రభుత్వం చేపట్టిందని సుందరీకరణ కాదని, పునరుజ్జీవం అని చెప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 11 జిల్లాల్లోని 72 గ్రామాలను కలిపి హెచ్‌ఎండీఏ పరిధిని విస్తరించామని మంత్రి తెలిపారు. ఇక మెట్రో రైల్ రెండో దశ డీపీఆర్‌ను కేంద్రం అనుమతి కోసం పంపామన్నారు. ఇక మునిసిపల్ శాఖ ద్వారా జీఐఎస్ హబ్‌ను నెలకొల్పామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. దీని ద్వారా జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఆస్తులు, సమగ్ర బేస్ రిపోర్టు, ఇంటింటి సర్వే నిర్వహించనున్నామన్నారు. నగరంలో ఆధునిక లైటింగ్ వ్యవస్థను, ఆధునిక టెక్నాలజీతో కూడిన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్టు తెలిపారు. రూ.17,212 కోట్ల వ్యయంతో నగరంలో 7,444 కి.మీ మేర మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేశామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. రూ.1,964 కోట్లతో గోదావరి తాగునీటి సరఫరా ప్రాజెక్టు-1ని ప్రారంభించడం, రూ.1,700 కోట్లతో జీహెచ్‌ఎంసీ పరిధిలో నీటి సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. రూ.1,500 కోట్లతో రాష్ట్రంలో మిస్సింగ్ లింకు రహదారులను నిర్మించనున్నట్టు తెలిపారు. వరంగల్ అభివృద్ధి కోసం కూడా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.



### మునిసిపాలిటీల ఏర్పాటు బిల్లుల ఆమోదం

ములుగు జిల్లాలో ములుగు, ఖమ్మం జిల్లాలో కల్లూరు, మేడ్చల్ జిల్లాలోని అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపల్లి, కామారెడ్డి జిల్లాలోని బిచ్కుందను కలిపి మొత్తం 6 కొత్త మునిపాలిటీలను ఏర్పాటు చేసే బిల్లును శాసనసభ సోమవారం ఆమోదించింది. దీంతోపాటు కొత్తగూడెం నగరపాలక సంస్థను ఏర్పాటుచేసే బిల్లుకూ ఆమోదం తెలిపింది. మరోవైపు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని 12,848 గ్రామ పంచాయతీల్లో నుంచి 79 పంచాయతీలను తొలగించి మునిసిపాలిటీల్లో కలిపే బిల్లునూ ఆమోదించింది.

### రియల్ ఎస్టేట్ కంపెనీలా ఐఐసీ: ఏలేటి

టీజీఐఐసీ రియల్ ఎస్టేట్ కంపెనీలా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ప్రభుత్వం ఎంచుకున్న మార్గమేంటో తెలియడంలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సుమారు 6లక్షల పెళ్లిళ్లయ్యాయని, వారందరికీ తులం బంగారం ఎప్పుడిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కోరారు.

## స్పీకర్ తేల్చాకే..!

**-అప్పటిదాకా న్యాయస్థానాల జోక్యం కుదరదు**
**-ఇందుకు అనుగుణంగా అనేక తీర్పులున్నాయి**
**-అనర్హత కేసులో చట్టాన్ని పాటిస్తున్న స్పీకర్**
**-పిటిషనర్లే దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారు**
**-స్పీకర్‌ను ఆశ్రయించిన వెంటనే కోర్టుకెక్కారు**
**-వారి స్పెషల్ లీవ్ పిటిషన్లను కొట్టేయండి**
**-అసెంబ్లీ కార్యదర్శి కౌంటర్ దాఖలు**
**-అనర్హత పిటిషన్‌పై నేడు సుప్రీం విచారణ**

న్యూఢిల్లీ, మార్చి 24: పది మంది ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపునకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోలేదన్న వాదన సరైంది కాదని, అనర్హత పిటిషన్లపై చట్టంలో పేర్కొన్న పద్ధతిని ఆయన అనుసరిస్తున్నారని శాసనసభ కార్యదర్శి సుప్రీంకోర్టుకు నివేదించారు. ఈ మేరకు సోమవారం సర్వోన్నత న్యాయస్థానంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ విషయంలో దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్‌లలో పస లేదని, వాటిని తిరస్కరించాలని అభ్యర్థించారు. స్పీకర్ ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేశారనడానికి ఎలాంటి కారణాలు లేవని చెప్పారు. స్పీకర్‌కు పిటిషన్లు పెట్టుకున్న 20 రోజులకే బీఆర్ఎస్ నేతలు కోర్టును ఆశ్రయించారని ప్రస్తావించారు. స్పీకర్‌పై వారు చేసిన ఆరోపణలు అసంబద్ధమైనవని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలులోని క్లాజు 6 కింద స్పీకర్‌కు ఫిరాయింపులపై నిర్ణయం తీసుకునేందుకు పూర్తి అధికారాలున్నాయని పేర్కొన్నారు. పిటిషనర్లు తమ ఇష్టానుసారం చట్టాన్ని అన్వయించే ప్రయత్నాలు చేయడాన్ని గమనించాలని అసెంబ్లీ కార్యదర్శి కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశమై 15 నెలలు కూడా పూర్తి కాలేదని, అసెంబ్లీ పదవీకాలం ముగిసేలోపు అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోబోరన్న ఆరోపణల్లో పసలేదని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ గవాయి, జస్టిస్ జార్జ్ మైస్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల స్పందించి, ఎప్పట్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకుంటారో చెప్పాలంటూ నోటీసులు పంపింది. ఈ కేసు మంగళవారం సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.

### విశేషాధికారాలున్నాయిజి

స్పీకర్‌కు విశేషాధికారాలు ఉన్నాయంటూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను అసెంబ్లీ కార్యదర్శి ఉటంకించారు. మణిపూర్ ఎమ్మెల్యే ఫిరాయింపు కేసులో 1992లో సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పులో స్పీకర్‌కే నిర్ణయం తీసుకునే విశేషా?ధికారాలున్నాయని పేర్కొన్నారని గుర్తు చేశారు. స్పీకర్ నిర్ణయం తీసుకునేలోపు ఏ న్యాయపరమైన పరిష్కారానికి తావు లేదని సుప్రీంకోర్టు ఇప్పటికే తీర్పునిచ్చిందని ప్రస్తావించారు. స్పీకర్ అనర్హతలపై నిర్ణయం తీసుకున్న తర్వాతే న్యాయ పరిష్కారానికి అవకాశం ఉన్నదని ఆయన స్పష్టం చేశారు.

## ధాన్యం కొనుగోలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతాం

**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

నల్లగొండ, తిప్పర్తి, మార్చి 24: ధాన్యం కొనుగోలులో జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, తిప్పర్తి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం సన్నధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. సన్నధాన్యానికి ఇస్తున్న రూ.500 బోనస‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యాసంగిలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, ధాన్యం రాకను బట్టి అవసరమైతే మరిన్ని కేంద్రాలు పెంచుతామన్నారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉగాదిన హుజూర్‌నగర్‌లో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయ సముద్రం ద్వారా ఎల్లారెడ్డిగూడెం వరకు సాగునీరు అందిస్తున్నామని శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా ఏఎమ్మార్పీ నుంచి నీరు తీసుకురానున్నామని తెలిపారు. బ్రాహ్మణవెల్లెంల పూర్తిచేసి మర్రిగూడెం చెరువుకు నీరిస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, గత ఏడాది సన్న ధాన్యం 45వేల మెట్రిక్ టన్నులు సేకరించగా, రైతులకు రూ.22కోట్లు బోనస‌గా చెల్లించామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి హరీష్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, డీసీవో పత్యా నాయక్, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, జేడీఏ శ్రవణ్‌కుమార్, ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, నాగరత్నంరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్? వెంటే మేమంతా..

**-బీఆర్ఎస్ పాలనలోనే మా గ్రామం సుభిక్షం!**

**-25 వసంతాల ఆవిర్భావ సభకు ఊరంతా తరలి వెళ్తాం**

**-స్పష్టం చేసిన ఆదిలాబాద్ జిల్లా ముఖరా-కె గ్రామ ప్రజలు**

**-ఓరుగల్లు సభ నిర్వహణ ఖర్చులకు రూ.1,02,003 విరాళం**

**-పంట చేనులో మాజీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

ఉమ్మడి ఆదిలాబాద్, : ఆ గ్రామమంతా ఒక్కటైంది!.. అదే ఆదిలాబాద్ జిల్లా ముఖరా-కె గ్రామ ప్రజలు. బీఆర్ఎస్ పాలనలోనే గ్రామం సుభిక్షంగా ఉండేదని.. 25 ఏళ్ల వసంతాల ఆవిర్భావ సభకు ఊరంతా తరలి వెళ్తామని, ఓరుగల్లులో నిర్వహించే 25 వసంతాల పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణ ఖర్చులకు రూ.1,02,003 విరాళంగా ఇస్తున్నామని ముఖరా %-% కె గ్రామ ప్రజలు ప్రకటించారు. సోమవారం పంట చేనులో సమావేశమై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేసీఆర్ పాలనలోనే ముఖరా కె గ్రామం అద్భుతమైన ప్రగతి సాధించి దేశంలోనే ఆన్లైన్ లావాదేవీల్లో ఆదర్శంగా నిలిచిందని మాజీ సర్పంచ్ మీనాక్షి సుభాష్ గాడ్గే తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని , రైతుబంధు



రుణమాఫీ అందరికీ అమలు చేయడం వల్లే రైతులు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు.

### కేసీఆర్ రుణం తీర్చుకుంటా

%పదేళ్లు కేసీఆర్ మమల్ని అన్నిరంగాల్లో అభివృద్ధి బాటలో నడిపారని, ఇప్పుడు తాము కేసీఆర్ రుణం తీర్చుకునేందుకు ఏప్రిల్ 27 న ఓరుగల్లు లో నిర్వహించే బహిరంగ సభకు విరాళం ప్రకటించామని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులందరు కలిసి రూ. 1,02,003 విరాళాన్ని పార్టీ ప్రెసిడెంట్ కేసీఆర్ కు అందజేయాలనీ నిర్ణయించినట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు లక్షా రెండువేల మూడు రూపాయల చెక్కును వర్కింగ్ ప్రెసిడెంట్ కు అందించాలని గ్రామస్తులు విరాళాన్ని మాజీ సర్పంచ్ మీనాక్షికి అందించారు. ముఖర గ్రామానికి అభివృద్ధి బాటలు వేసిన కేసీఆర్ వెంటే నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. 25 వసంతాల పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేసేందుకు ఈనెల 27న అందరం కలిసి వెళ్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, రైతులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వారంలో విస్తరణ!

**-రాష్ట్ర మంత్రివర్గంలోకి నలుగురికి అవకాశం**

**-రేసులో సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్, వివేక్, వాకిటి శ్రీహరి**

**-పలువురి శాఖల్లోనూ భారీగా మార్పులు!**

**-ఏఐసీసీ పెద్దలతో రేవంత్, భట్టి, మహేశ్, ఉత్తమ్ భేటీ**

**-ఖర్గే, రాహుల్, వేణుగోపాల్‌తో 2 గంటల పాటు చర్చలు**

**-క్యాబినెట్‌పై ఇదే చివరి భేటీ అంటున్న మహేశ్ కుమార్**

**-లంబాడాల నుంచి ఒకరికి డిప్యూటీ స్పీకర్ అవకాశం?**

న్యూఢిల్లీ, మార్చి 24: తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ కూర్పు పూర్తయే అవకాశముందని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. సాయంత్రం 6.30 గంటలకు మహేశ్ కుమార్ గౌడ్ ఏఐసీసీ కార్యాలయానికి వెళ్లగా, 7 గంటల సమయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఒకేసారి అక్కడికి చేరుకున్నారు. ఉత్తమ్ ఆలస్యంగా వెళ్లి, అందరి కంటే ముందే బయటికి వచ్చేశారు. రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణ కొలిక్కి వచ్చినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల తర్వాత జరిగేది మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గంలో నలుగురికి అవకాశం కల్పించడంతో పాటు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు జరిగే చాన్స్ ఉన్నట్టు అభిప్రాయపడుతున్నాయి.

### ఆ నలుగురేనా?

ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన కొంతమంది కీలక నేతలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే అంశంపై సమావేశంలో కీలకంగా చర్చించినట్టు తెలిసింది. ఉమ్మడి నల్లగొండ



జిల్లాకు చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిలకు అవకాశం ఇవ్వాలనే అంశంపై చర్చ జరిగినట్టు సమాచారం. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకాటి శ్రీహరి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్‌రెడ్డిల పేర్లు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలిసింది. సుదర్శన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుబట్టినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. సుదీర్ఘంగా చర్చించిన తర్వాత నెలకొన్న పరిస్థితిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, వాకాటి శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి పేర్లు ముందు వరసలో ఉన్నట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర మంత్రివర్గంలో మొత్తం ఆరుగురికి చోటు కల్పించే అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతానికి నలుగురికే చోటు కల్పించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరో రెండు మంత్రి పదవుల భర్తీపై ఎలాంటి చర్చా జరగలేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.మంత్రివర్గంలో ఎస్టీకి అవకాశం కల్పించాలనే డిమాండ్ కీలకంగా వినిపిస్తోంది. దీనిపైనా చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో ఎస్టీ లంబాడా సామాజిక వర్గానికి అవకాశం కల్పించలేని పక్షంలో డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం ఇస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ, కార్పొరేషన్ పదవులపైనా చర్చ జరిగినట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్ గౌడ్ స్పష్టం చేశారు. విస్తరణ, పీసీసీ పదవులు, సంక్షేమ పథకాలపై అధిష్ఠానం పెద్దలతో చర్చించామన్నారు. అన్ని విషయాలను వారికి వివరించామని అన్నారు. ఏఐసీసీ బయట ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాదిన్నర పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ వివరాలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు. ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రంలో ఆ రెండూ అమలు అవుతున్న తీరును ఆరా తీశారని చెప్పారు. సమీకృత గురుకులాల గురించి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. కార్పొరేషన్ చైర్మన్లు, బోర్డుల నియామకంపై కూడా చర్చ జరిగిందని వెల్లడించారు. త్వరలోనే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గాలపై అధిష్ఠానంతో ఇదే చివరి సమావేశమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## న్యాయవాది దారుణ హత్య

**-ప్రియురాలి చిరునామా చెప్పడం లేదని ఘాతుకం**

**-అందరూ చూస్తుండగానే కత్తితో దాడిచేసిన నిందితుడు**

**-హైదరాబాద్‌లోని ఐఎస్ సదన్‌లో ఘటన**

**-మృతుడు ఇజ్రాయెల్.. మహేశ్వరం కాంగ్రెస్ నేత**

మహేశ్వరం/ సైదాబాద్, మార్చి 24 : ప్రియురాలి చిరునామా చెప్పడంలేదని ఓ న్యాయవాదిని దారుణంగా చంపాడో దుండగుడు. ఈ ఘటన సోమవారం హైదరాబాద్‌లోని ఐఎస్ సదన్‌లో జరిగింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన న్యాయవాది, కాంగ్రెస్ సీనియర్ నేత ఇజ్రాయెల్ కుటుంబసభ్యులతో కలిసి ఐఎస్ సదన్ పరిధిలోని చంపాపేటలో నివాసముంటూ.. తన ఇంటికి సమీపంలోని ఓ అపార్ట్‌మెంటులో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. ఆ అపార్ట్‌మెంట్‌లోని వాచ్‌మెన్ భార్యతో అదే ప్రాంతంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న దస్తగిరి అనే వ్యక్తికి వివాహేతర సంబంధం ఏర్పడింది. దాంతో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతుండగా ఇజ్రాయెల్ వారికి రాజీ కుదిర్చాలని ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అపార్ట్‌మెంట్ వాసులు వాచ్‌మెన్ కుటుంబాన్ని పనుల నుంచి తొలగించగా, వారు తమ స్వస్థలానికి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా ఆమెను హైదరాబాద్‌కు పిలిపించాలని దస్తగిరి పలుమార్లు ఇజ్రాయెల్‌ను కోరాడు. తాను లాయర్‌నని బ్రోకర్‌ను కాదని ఇజ్రాయెల్ దస్తగిరిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నేను మీ స్నేహితుడ్ని.. కాదు అన్నవి!

**-సభలో కూనంనేని వ్యాఖ్యలకు సీతక్క బదులు**

హైదరాబాద్, మార్చి 24 : అసెంబ్లీలో పద్దులపై చర్చ సందర్భంగా పంచాయతీ కార్మికుల సమస్యలు, ఇతర అంశాలపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు గత నాలుగైదు నెలలుగా జీతాలు అందడం లేదన్నారు. సభలో ఉన్న మంత్రి సీతక్క కల్పించుకుని అలాంటిదేమీ లేదని, చెల్లింపులు చేశామని చెప్పారు. అయితే తనకు సమాచారం ఉన్నంతవరకు ఆదివారం ఉదయం వరకు జీతాలు రాలేదని.. ఒకవేళ వస్తే సంతోషిస్తానని కూనంనేని చెప్పారు. 'నేను మీ స్నేహితుడ్ని.. వారికి వేతనాలు వస్తే సంతోషం' అని వ్యాఖ్యానించారు. మంత్రి సీతక్క కల్పించుకుని 'కాదు.. అన్నవి' అంటూ బదులిచ్చారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం: తుమ్మల

అకాల వర్షాలు, వడగళ్ల వానలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జీరో అవర్‌లో పలువురు సభ్యులు మాట్లాడుతూ.. అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని కోరారు. దీనిపై మంత్రి తుమ్మల కలుగజేసుకుని.. నష్టపోయిన రైతుల్ని ఆదుకుంటామని, పంట నష్టం అంచనాలకు అధికారుల్ని ఆదేశించామని చెప్పారు.ఇదే విషయమై మంత్రి ప్రకటన కూడా విడుదల చేశారు. నష్టపోయిన పంటలపై ప్రాథమిక నివేదిక వచ్చిందని పూర్తిస్థాయిలో సర్వే నివేదిక రాగానే రైతులకు నష్ట పరిహారం పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రాథమిక నివేదిక మేరకు.. 13 జిల్లాల్లో 64 మండలాల్లో 11,298 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. రైతుల వారీగా సర్వే చేసి తుది నివేదిక రూపొందించాలని అధికారులను

## కంగ్టి లిటిల్ స్టార్ స్కూల్‌లో 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహింపు



అక్షరవిజేత,కంగ్టి :

కంగ్టి: కంగ్టి మండలంలోని ప్రముఖ విద్యాసంస్థ లిటిల్ స్టార్ స్కూల్ తన 12వ వార్షికోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సిఐ చంద్రశేఖర్ ఎంఈఓ సుభాష్ ఉప్పిన్ మాజీ ప్యాక్స్ చైర్మన్ మనోజ్ పాటిల్ సిద్దేశ్వర టెంపుల్ చైర్మన్ వెంకట్ సోకరి పూజకృష్ణ ముదిరాజ్ మాజీ సర్పంచ్

బస్వరాజు సర్పంచ్ శివాజీ రావు పాటిల్ శంకర్ డీలర్ కాలే రాజు హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు.కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి, అందరి హృదయాలను గెలుచుకున్నారు. సంగీత, నృత్య, నాటక ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను మెచ్చుకుంటూ, అభినందన పత్రాలు, బహుమతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రకాంత్ గౌడ్ మాట్లాడుతూ, "మా స్కూల్ విద్యార్థులు విద్యారంగంలో మాత్రమే కాకుండా, సాంస్కృతిక, క్రీడా విభాగాల్లోనూ విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. వారిని ప్రోత్సహించడం మా బాధ్యత" అని అన్నారు.స్కూల్ టాపర్లు, క్రీడా విజయులు, వినూత్న ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులకు "మేధావి అవార్డులు" అందజేశారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ, "నేటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తు. క్రమశిక్షణ, పట్టుదల, కృషితో ముందుకు సాగాలి" అని విద్యార్థులకు సూచించారు.అంతలోనే విద్యార్థుల చిన్న నాటిక ద్వారా పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలపై అవగాహన కలిగించే ప్రయత్నం చేశారు. ఈ సందేశాత్మక ప్రదర్శన ప్రేక్షకులను మెప్పించింది.కార్యక్రమం చివర్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## 17 మంది రోడ్డు ప్రమాదానికి కారణమైన లారీ పట్టివేత



అక్షర విజేతనర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని పెద్ద నాగారం శివారు ఖమ్మం- వరంగల్ జాతీయ రహదారిపై కూలీలతో వెళుతున్న ఆటోను శుక్రవారం రోజు ఉదయం 5:00 గంటలకు ఆటోను లారీ "ఢీ" కొట్టిన సంఘటనలో 17 మందికి గాయాలుకాగా ఒకరు మరణించిన విషయం పాఠకులకు విధితమే, ప్రమాద బాధితుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న నర్సింహులపేట ఎస్సై తన పోలీస్ సిబ్బందితో ఖమ్మం- వరంగల్ ప్రధాన రహదారి లోని వివిధ ప్రాంతాలలో సీసీ కెమెరాల పుటేజిలను పరిశీలిస్తూ, ప్రమాదానికి కారణమైన లారీని ఖమ్మం ప్రాంతంలో ఆదివారం రోజున పట్టుకొని లారీ డ్రైవర్ ను, అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని నర్సింహులపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్ పత్రికా సమావేశంలో వెల్లడించారు

## పరిష్కారం దిశగా ఏదులాపురం జడ్పీ హైస్కూల్ సమస్యలు

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**





అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ, ః-

ఎదులాపురం నందు గల జడ్ పీ హెచ్ ఎస్ స్కూల్ సమస్యలను ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు తమ స్కూల్ సమస్యలు అయిన విద్యుత్ దీపాలు మరియు వాటికి సంబంధించిన సర్వీస్ వైర్,స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని సురేష్ నాయక్ దృష్టికి తీసుకు రాగ తక్షణమే స్పందించి మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ.శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే 5 విద్యుత్ డూమ్ లైట్లు సమకూర్చి వాటికి సంబంధించిన సర్వీస్ వైర్, స్విచ్ బోర్డు కు అయినటువంటి 3500 రూపాయలు తన సొంత నిధులతో భూక్యా.సురేష్ నాయక్ వెయ్యించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన వారికి తప్పకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినందుకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ కి ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవరకొండ ఖిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి.

అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి



దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్కు ఖిల్లా గుట్ట పరిరక్షణ జేఏసీ చైర్మన్ వినోద్ నాయక్ ఖిల్లా గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. 13,14 శతాబ్దాల నాటి ఖిల్లా శిథిలావస్థకు చేరుకుంటుందని, రూ.100 కోట్ల నిధులతో అభివృద్ధి చేయాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులు, పర్యాటక మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు.





**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరయస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహ్మద్ బురాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల మాజీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ సలాం ఆజాద్, చీదేడు మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, ఎన్నిదుల సురేష్, మహ్మద్ ఇమ్రాన్, అజీమ్, గఫార్, ఇర్ఫాన్ పాండాల శ్రీనివాస్, దూసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టండి





అక్షర విజేత / పరకాల ప్రతినిధి

పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామాలలో రానున్న వేసవి కాలంలో ఏలాంటి నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ అన్నారు పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు ఆర్ డబ్ల్యు యస్, విద్యుత్ శాఖ అధికారులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ఎండలు విపరీతంగా పెరిగి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఏలాంటి నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ బోర్లు చెడిపోయినా విద్యుత్ సరఫరా సమస్యలు ఉన్నా ముందస్తుగా సమాచారం ఇచ్చినట్లైతే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు యస్ డిప్యూటీ ఈఈ మధుకుమార్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ జయశంకర్, విద్యుత్ శాఖ ఏఈ, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# గురునానక్ కళాశాల విద్యార్థి చిన్న వయసులో మరణిస్తూ తన అవయవాల దానం.

**-మరణించి ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు శ్రీఆసిలేష్.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



నందిగామకు చెందిన టి.శివశంకర్, ప్రమీల రాణిల పుత్రుడైన శ్రీఆసిలేష్ గురునానక్ ఇనిస్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతు, ఎల్ బి నగర్ లోని ప్రైవేట్ హాస్టల్ లో ఉంటున్నాడు. శనివారం రోజు అతనికి ఆరోగ్యం సరిగా లేకపోవడం గమనించిన తోటి హాస్టల్ విద్యార్థులు దగ్గరలోని హాస్పిటల్ కి తీసుకుని వెళ్లగా వారు పరీక్షించి పెద్ద ఆసుపత్రికి తీసుకుని వెళ్ళమనగా వారు కిమ్స్ హాస్పిటల్ కి తల్లి తండ్రుల సలహా మేరకు తీసుకుని వెళ్లి అడ్మిట్ చేసి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్యం ప్రారంభించారు. కానీ వైద్యుల శ్రమ అంత వృధా అయ్యి అదే రోజు రాత్రి బ్రెయిన్ డెడ్ గా నిర్ధారించి చెప్పగా చిన్న వయసులో తమ కుమారుడు మృత్యువాత పడటం కుటుంబ సభ్యులు, స్నేహితులను శోకసంద్రంలో ముంచేసింది. అయితే బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించబడిన అనంతరం శ్రీఆసిలేష్ తల్లి తండ్రులు తీసుకున్న అవయవదానం నిర్ణయం అనేక మందికి కొత్త జీవితాన్ని అందించే ఆశాకిరణం లాగా అనిపించింది. వైద్యుల ద్వారా అవయవ దాన ప్రక్రియను తెలుసుకుని దానికి వారు అంగీకారం తెలుపగా జీవన్ దాన్ ట్రస్ట్ వారికి అధికారిక లాంఛనాలతో తమ పుత్రుడి అవయవాలను దానం చేయాలనీ వారు నిర్ణయం తీసుకున్నారు. శ్రీ ఆసిలేష్ దానం చేసిన హృదయం, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, కార్నియాలు అనేకమందికి నూతన జీవితాన్ని అందిస్తాయని ఆయన చేసిన ఈ త్యాగం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి కొత్త ఆశను ప్రసాదిస్తాయని ట్రస్ట్ సభ్యులు, వైద్యులు వివరించారు. శ్రీ ఆసిలేష్ కుటుంబ సభ్యులు తీసుకున్న గొప్ప నిర్ణయం ప్రేమ, పరోపకారశీలతకు నిదర్శనం. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన ఇచ్చిన అవయవాలతో జీవితం పొందిన వారిలో శాశ్వతంగా బ్రతికే ఉంటారు. ప్రతి అవయవదాత వెనుక కుటుంబ సభ్యుల త్యాగం ఉంటుంది. శ్రీఆసిలేష్ కుటుంబ సభ్యులు ఆయన చివరి కోరికను గౌరవిస్తూ తీసుకున్న నిర్ణయం అపారమైన గౌరవానికి పాత్రమైంది. వ్యక్తిగత విషాదాన్ని పక్కన పెట్టి, ఇతరుల ప్రాణాలను రక్షించేందుకు వారు చేసిన సేవ ప్రశంసనీయమైనది. వారి త్యాగం కేవలం ఆయనకే పరిమితం కాకుండా, సమాజాన్ని అవయవదానానికి ప్రేరేపించేలా మారింది. ఇది ఆశ, ధైర్యం, అవిస్మరణీయమైన పరోపకార భావనకు నిదర్శనం. ఆయన జీవితం, చివరి క్షణం వరకు సేవా దృక్పథంతో ముగిసిన గొప్ప ఉదాహరణ. ఈ ప్రపంచంలో నిజమైన హీరోలు తమ కోసం మాత్రమే కాకుండా, మరణానంతరం కూడా ఇతరులకు జీవం బహుమతిగా ఇచ్చేవారే అలంటి కోవకు ఆయన చేరుతారనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. శ్రీ ఆసిలేష్ పేరు కేవలం ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితుల గుండెల్లోనే కాదు, ఆయన అవయవాలతో కొత్త జీవితం పొందిన వారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది. గురు నానక్ విద్య సంస్థల యాజమాన్యం, విద్యార్థులు సిబ్బంది శ్రీ ఆసిలేష్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తూ అతని తల్లితండ్రులు అవయవ దానానికి తీసుకున్న నిర్ణయం మనుషులలో ఇంకా మానవత్వం పరిపూర్ణంగ ఉందనడానికి నిదర్శనం అని, శాశ్వతంగా చిరస్మరణీయుడు శ్రీ అసిలేష్ అని ఎల్లప్పుడూ తమ గుండెల్లో చిరస్మరణీయ విద్యార్థిగా ఉంటాడని తెలియచేసారు.

# జీతం లేక రోడెక్కిన ఉపాధ్యాయులు..

అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి




దేవరకొండ మండలంలోని మైనంపల్లి గేటు దగ్గర గల ఎంఎన్ విద్యామందిర్ స్కూల్ లొ పని చేస్తున్న టీచింగ్,నాన్-టీచింగ్ సిబ్బంది కి గడిచిన అయిదు నెలల నుండి యజమాని నరేష్ చారి జీతాలు ఇవ్వక ఇబ్బంది పెడుతున్నారని వారు వాపోయారు.ఇంకా ఒక నెల అయితే స్కూల్ అయిపోతుందని తర్వాత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.మీరు అనుకున్న టైం కు జీతం రాదు నేను అనుకున్న టైం కు జీతం వేస్తా అని కనీస మర్యాద లేకుండా మాట్లాడతారని అన్నారు.ఏ టీచర్ జీతమడిగితే ఆ టీచర్ ని నిర్దాక్షిణంగా తీసివేస్తాడని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రశ్నార్ధకం అయిందని వారు తమ గోడును వెల్లబోసుకున్నారు.అందరం జీతం అడిగితే రేపు మాపు అని దాటవేస్తున్నారని తెలిపారు. అందరం ఖచ్చితంగా అడిగితే మిమ్మల్ని ఏ స్కూల్లో పనిచేయకుండా చేస్తానని స్కూలు యజమాని నరేష్ చారి బెదిరిస్తున్నాడని,జీతం అడిగితే మాకు కనీసం మర్యాద ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎన్ విద్యా మందిర్ స్కూల్ లొ గత సంవత్సరం నుండి కూడా ఇలాంటి సమస్యను ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు.ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయవలసిన మండల విద్యాధికారి కూడా మా గోడు పట్టించుకోవడం లేదని చెప్పారు.అయిదు నెలల నుండి జీతం లేక మేము చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.ఈ సమస్య నుండి మమ్మల్ని గట్టేక్కించాలని వాళ్లు మీడియా ముందు వాపోయారు.ఎవరైనా ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఐదు నెలలు ఆగామని తెలిపారు. ఇన్ని రోజులు పిల్లల భవిష్యత్తు గూర్చి ఆలోచిస్తే మాకు భవిష్యత్తు లేకుండా పోతుందని వాపోయారు.ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే నిరవధిక బంద్ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీచింగ్,నాన్-టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.





# ఘనంగా షైన్ ఇండియా స్కూల్ వార్షికోత్సవ వేడుకలు









**అక్షర విజేత ఖమ్మం::**

ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘనంగా షైన్ ఇండియా స్కూల్ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి.అతిధులుగా..ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ,యువనేత,రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి,ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరావు వారి తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్,ఫెమా కన్వీనర్,ప్రముఖ రచయిత మువ్వా శ్రీనివాసరావు ప్రైవేట్స్కూల్స్అసోసియేషన్(ట్రస్మా)ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు.కార్యక్రమంలో షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్,సెక్రటరీ%ఽ%కరెస్పాండంట్ తాళ్లూరి ఉషారాణి,పేరెంట్స్, గ్రాండ్ పేరెంట్స్ మరియు చిన్నారులు.

# దేవరకొండ మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్
# ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి..





**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో సోమవారం ముత్యాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని ఆయన అన్నారు.సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేసారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం,పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,కుర్మేడు గ్రామ మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,కుర్మేడు పి.ఏ.సి.యస్ డైరెక్టర్ అండేకార్ అశోక్,చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ నాయకులు ఉజ్జిని విద్య సాగర్ రావు,దండేటికార్ ప్రసాద్,యాసాని రాజవర్ధన్ రెడ్డి,నాదిరి శ్రీశైలం, బాదేపల్లి పులిరాజు గౌడ్,ఆకుతోట నర్సింహా,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి,పందుల సత్తయ్య,కుంభం రామకృష్ణ,రవి,బొడ్డు శివ,సమీర్, సందీప్,ఇంద్రకంటి మహేష్,కుర్మేటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అలీమియా కుంట కాలువలను ధ్వంసం చేస్తున్న రియాల్టర్ల పై చర్యలు తీసుకోవాలి.

**-పురాతన కాలువను పూర్చి ప్లాట్లు మారుస్తున్న పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

అలీ మియా కుంటకు ఉన్నటువంటి కాలువలను ధ్వంసం చేసి ప్లాట్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని అలీమియా కుంటకు ఉన్నటువంటి ఇరిగేషన్ కాల్వలను రైతు పొలాలకు ఉన్నటువంటి కాలువలు శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలల యజమాని వెంకట్ రావుకు సంబంధించిన వ్యక్తులు దౌర్జన్యంగా ఈ కాలువలని ధ్వంసం చేస్తున్నారు. కాబట్టి వీరిపై చర్య తీసుకోవాలని ఇరిగేషన్ కార్యాలయంలో, ఇబ్రహీంపట్నం మండల కార్యాలయం నందు ప్రజావాణిలో, ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కి సోమవారం వినతి





పత్రాలు అందించడం జరిగింది. ఇబ్రహీంపట్నం సర్వే నెంబర్. 18,19,21,22,40 గల భూమికి వచ్చే పురాతన కాలువను పూర్చి ప్లాట్లు మారుస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి అశోక్, కోహెడ రాజు, ఆకుల శ్రీనివాస్, గుండమోని కుమార్, గడ్డి అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన సదస్సు

**-తాండూరు వైద్య సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ**

**అక్షర విజేత, తాండూరు**

క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా పట్టణంలో వైద్య సిబ్బంది, విద్యార్థులతో కలిసి పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. అనంతరం క్షయ వ్యాధి నియంత్రణపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్షయ వ్యాధిపట్ల అందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆలసట, రాత్రివేళ చెమట వంటి లక్షణాలు క్షయ వ్యాధికారి కారకాలు అన్నారు. వ్యాధిని సకాలంలో గుర్తించి వైద్య చికిత్స తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా అధికారి డా.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో వ్యాధి నియంత్రణకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని, దీంతో పాటు మందులు కూడా అందించడం జరుగుతుందన్నారు. కావున బాధితులు వ్యాధిని దాచుకో కుండా చికిత్స, అవగాహనతో నియంత్రణకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. సమీఉల్లా, డా. గిరిధర్, సూపర్ వైజర్ అంబికా, ఫార్మసిస్ట్ రవికుమార్, హర్షవర్ధన్ రెడ్డి, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.



# వాసన్ సంస్థ ఆధ్వర్యంలో చేపల పెంపకం



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తీర్యానీ మండలంలో వాసన్ సంస్థ ద్వారా ఎల్ ఐ సి హెచ్ ఎఫ్ ఎల్ సుజలం ప్రాజెక్టు లో భాగంగా గిన్నె దారి మరియు పంగిడి మాదర గ్రామాలలో గల రైతులకు ఈకో ఫారం ఫండ్ తవ్వించి భూగర్భ జలాలను పెంపొందించడమే కాకుండా అదనపు లాభం కొరకు అందులో చేపలు పెంచుకోవడానికి ఉచితంగా ఇచ్చారు. దీని ద్వారా అదనంగా రైతులకు పదివేల రూపాయలు లాభం వచ్చేలా మరియు ఈకో ఫారం ఫండ్ చుట్టూ కూరగాయల, మొక్కలు, పండ్ల మొక్కలు నాటించి వీటి ద్వారాఅదనపు లాభం వచ్చేలా చేకూరుస్తుంది అని తెలిపారు. వాసన్ సంస్థ ఆధ్వర్యంలో చేపల పెంపకం పైన రైతులకు ప్రోగ్రామ్ మేనేజర్ దేవరాజ్ మరియు లైవ్ స్టాక్ కోఆర్డినేటర్ మూర్తి రైతులకు అవగాహన ఇచ్చి వారికి తోడుగా నిలబడ్డారు.ఈ సదుపాయం మాకు కల్పించినందుకు వాసన్ సంస్థకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేవరకొండ పట్టణ పద్మశాలి యువజన సంఘం ఎన్నికలు.



**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉప్పల శ్రీను ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ పద్మశాలి యువజన సంఘం ఎన్నిక నిర్వహించడం జరిగింది ఎన్నిక లో పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షునిగా పగిడిమర్రి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మాకం సాయి కుమార్, కోశాధికారిగా పున్న శివకుమార్, ఉపాధ్యక్షులుగా దువ్వాసి రాజేష్, జెల్లా అంజి, నామని చరణ్, పగిడిమర్రి నాగేంద్ర కార్యదర్శిగా కోట మణికంఠ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు, కోశాధికారి గాజుల వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు అప్పం ప్రకాష్, ఇడం చంద్రమౌళి, కార్యదర్శులు జల్దా భాస్కర్, వనం శ్రీను, సహాయ కార్యదర్శులు మాకం చంద్రమౌళి, వనం శ్రీను.గంజి హరి,చిలువేరు సత్యం.గుండు కృష్ణ.చిలువేరు పుల్లయ్య. పులిజాలా జాని తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో పలు షాపు్ల సీజ్...



**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

దేవరకొండ పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఆస్తిపన్ను బకాయిలు చెల్లించని వ్యాపార సంస్థల షాపులను సీజ్ చేసి, తాళాలు వేసినట్లు సీనియర్ అసిస్టెంట్ రాకేశ్ తెలిపారు. ఆస్తి పన్ను చెల్లించాలని పలుమార్లు సూచించిన లెక్కచేయని దుకాణదారులకు నోటీసులు అంటించి సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సురిగి శంకర్, నాగరాజు, మల్లయ్య, నీలా రవికుమార్, సుధాకర్, శరత్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్ ల దందా.

**-వేసవిలో ఉపాధ్యాయులకు ఇంటింటికి తిరిగి అడ్మిషన్ లు తీసుకొచ్చే టార్గెట్.**

**-ఉపాధ్యాయులను "సేల్స్ ఎంప్లాయిస్" గా మార్చిన కార్పొరేట్ పాఠశాలలు.**

**-ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



అకాడమిక్ పూర్తి కాకుండానే ఉపాధ్యాయులకు టార్గెట్స్ కేటాయించి ఇంటి-ఇంటి అడ్మిషన్ క్యాంపినయ్ నిర్వహహిస్తున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి అకాడమిక్ ప్రారంభం కాకముందే స్పెషల్ ఆఫర్ పేరుతో బ్యానర్లు, కరపత్రాలతో హడావిడి చేస్తున్నటువంటి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలి అని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను "సేల్స్ ఎంప్లాయిస్" గా మార్చిన పాఠశాలలో ఎక్కువ అడ్మిషన్స్ ఎవరు తీసుకువస్తే వారే పాఠశాల హెడ్ మాస్టర్ గా నియమిస్తాము అని హామీలు, అడ్మిషన్స్ కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్న కార్పొరేట్ పాఠశాలలు సినిమా టికెట్స్ మాదిరిగా ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలలు ముందస్తుగా అడ్మిషన్స్ తీసుకుంటున్నటువంటి స్కూల్ యొక్క గుర్తింపు రద్దు చేయాలి అన్నారు. అలాగే కమిషన్ బ్రోకర్లతో అడ్మిషన్ వర్క్ నిర్వహిస్తున్నటువంటి పాఠశాలలపై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలి.

# పగిడిపల్లి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్

**అక్షర విజేత ఖమ్మం :**



ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, జాషువా సాహిత్య వేదిక ఖమ్మం ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ లభించింది. కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం నందు ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 'డాక్టర్ సీతారాం సాహిత్యం – ఒక అధ్యయనం' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందినట్లు కంట్రోల్లర్ అఫ్ ఎక్సమినేషన్ వారు ప్రకటించారు. ఈ మేరకు పగిడిపల్లికి పలువురు అభినందనలు తెలిపారు.

# రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి







**-పంటల మార్పిడి విధానం అమలుపై రైతులు దృష్టి సారించాలి.**

**-రైతులలో నమ్మకం కలిగించేలా వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేయాలి.**

**-మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

అక్షర విజేత వైరా :

రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, వైరా కృషి విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహించిన మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 1950 తరువాత దేశంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆహార సంక్షోభ ప్రమాదం వచ్చినప్పుడు ఆధునిక పద్ధతులలో వ్యవసాయంపై దృష్టి సారించి, హరిత విప్లవం లక్ష్యంగా కృషిచేసి ప్రస్తుతం దేశ అవసరాలకు మించి పండించే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గత 15 నుంచి 20 సంవత్సరాలుగా రైతుల ఆదాయం తగ్గుతుందని అన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా కూడా రైతులు నష్టపోతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.

వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, వారికి ప్రత్యామ్నాయ పంటలపై అవసరమైన సహాయ, సహకారాలు, మార్కెటింగ్ అవకాశాలు చూపకపోవడం వల్ల వరి పంట విస్తీర్ణం విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గతంలో సంవత్సరానికి 40 వేలు ఎకరానికి వరిపై వచ్చేదని, ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు. రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్ గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు. నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు. ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు.మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం, రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం, మండలం, డివిజన్, జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, మండల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ ఆధ్వర్యంలో 7 శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు.నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. సమన్వయంతో పనిచేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు.

రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న చట్టాలు, వ్యవస్థ నుంచే మంచి మార్పు తీసుకుని రావచ్చని అన్నారు. యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని, భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ ఎం యాదాద్రి, వరంగల్ ఆర్. ఏ.ఆర్.ఎస్. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ఉమా రెడ్డి, డిడిఏ సింగా రెడ్డి, ఆర్.ఈ. ఏ.సి. మెంబర్ టి. రాణాప్రతాప్, సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం వ్యవసాయ అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ ఆధారిత బోధనతో భాషా నైపుణ్యాభివృద్ధి



**-ఎంఈఓ బచ్చలి సత్తయ్య**

అక్షర విజేత కొండపాక

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్( ఏఐ) ఆధారిత బోధనతో భాషానైపుణ్యాలు పెంపొందుతాయని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చేస్తున్న ఏఐ ఆధారిత బోధనలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీ గ్రేడ్ పిల్లలతో మాట్లాడి వారు నేర్చుకుంటున్నా అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఏఐ ఆధారిత బోధనతో విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి ,అవగాహన కలుగుతాయన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న ఎండ్ టెస్ట్ ను పరిశీలించారు. విద్యార్థులతో చదివిపించారు. అలాగే మేదినిపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ సందర్శించి పలు సూచనలు చేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.



## క్షయ వ్యాధి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**- డాక్టర్ బి వసుంధర**

అక్షర విజేత తిరుమలాయపాలెం

క్షయ వ్యాధి పట్ల ప్రజలు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సుబ్లేడ్ వైద్యాధికారి డాక్టర్ బి. వసుంధర. డాక్టర్ బి శ్రీధర్ తెలిపారు సోమవారం మండలం సుబ్లేడ్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని డాక్టర్ వసుంధర ఆధ్వర్యంలో సుబ్లేడు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లో నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు వహించాలని క్షయ వ్యాధి అనేది అంత భయంకరమైన వ్యాధి ఏమి కాదని క్షయ వ్యాధి నివారణకు తగు జాగ్రత్త చర్యలు తీసుకొని జాగ్రత్తలు పాటిస్తే క్షయవ్యాధిని నిర్మూలించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. మీకు సుబ్లేడు పరిధిలోని పలు గ్రామాలలో ఏ రకమైన వ్యాధులైన ప్రభుత్వ హాస్పిటల్స్ ద్వారా అన్ని విధాల కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ఇప్పుడు ప్రభుత్వ హాస్పిటల్స్ లో కూడా అన్ని రకాల మెరుగైన వైద్యం అందుబాటులో ఉందని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ వైద్యశాలలను ఉపయోగించుకోవాలని ఏ రకమైన జబ్బులకైనా అన్ని రకాల పరికరాలు ఇప్పుడున్న ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె అన్నారు.పల్లె దావకానాలు ఇప్పుడు మెరుగైన వైద్యం అందించడంలో ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలతో ముందు ఉన్నాయని ఆమె తెలిపారు. డెలివరీ కేసులైన ప్రమాదకరమైన కేసులైన ఎలాంటి వైద్యానికైనా పల్లె దవఖానాలు ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ఇప్పుడు పనిచేస్తున్నాయని డాక్టర్ వసుంధర అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరూ నడుం బిగి%శీ%చాలని గ్రామ గ్రామాన క్షయ వ్యాధి పట్ల అవగాహన జరిపించి ప్రభుత్వం ద్వారా వైద్యం చేయించుకొని స్వచ్ఛమైన ప్రజా జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి వసుంధర డాక్టర్ బి శ్రీధర్ పార్మాసిస్ట్ గంధసిరి లింగమూర్తి బాల త్రిపుర సుందరి, డి పద్మ, ఉండేటి ఉమారాణి, ఉపేందర్, ఎన్ వసంత, రాణి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సభ్యత్వాలు

**-మహిళా హక్కుల రక్షణకై ప్రత్యేక చట్టాలు రూపొందించాలి**

**-జిల్లా అధ్యక్షురాలు సాయిలీల**



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు కేటాయింపుపై వివక్ష చూపారని అన్నారు.మహిళాలపై జరుగుతున్న దాడులు అరికట్టడానికి ప్రత్యేక చట్టాలు రూపొందించాలని అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో మహిళా హక్కుల రక్షణకు పాటు పడుతూ సమాజంలో అన్ని రంగాలలో మహిళాలను చైతన్య చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్ష కార్యదర్శులు అరుణమ్మ, మంజుల, మహిళలు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా యూనివర్సిటీ ఉషు పోటీలలో ఖమ్మం జిల్లాకు చెందిన పవిత్ర చారి కి సిల్వర్ మెడల్





**అభినందనలు తెలియజేసిన ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, అధికారులు, కోచ్ లు.**

అక్షర విజేత ఖమ్మం:

ఆల్ ఇండియా యూనివర్సిటీ ఉషు సీనియర్ ఆటల పోటీలు 2025 ఫిబ్రవరి 22 నుండి – ఫిబ్రవరి 27 తారీకు వరకు చండీగర్ రాష్ట్రంలో చండీగర్ యూనివర్సిటీ నందు నిర్వహించబడినవి .ఈ జాతీయ ఉషూ పోటీలకు దేశ నలుమూలల నుండి 131 యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో నుండి సుమారు 1500 మంది ఉషు క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనడం జరిగింది. అఖిల భారత విశ్వవిద్యాలయ ఉషు పోటీలకు తెలంగాణ రాష్ట్రం (జె ఎన్ టి యు )జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వవిద్యాలయం హైదరాబాద్ నుండి ఖమ్మం జిల్లాకు చెందిన ఉషు క్రీడాకారిణి సర్దార్ పటేల్ స్టేడియం నందు శిక్షణ పొందుతున్న పోడకంటి పవిత్ర చారి చిన్నతనం నుండి మార్షల్ ఆర్ట్స్ మీద మక్కువతో గత కొన్ని సంవత్సరము కాలము నుండి ఉషు క్రీడలలో పలురకముల బహుమతులను సాధించుకుంటూ వస్తుంది. పోడకంటి పవిత్ర చారి జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయి ,జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి, పోటీలలో ప్రథమ ద్వితీయ, తృతీయ, బహుమతులను గెలుపొందడం జరిగింది. ఖమ్మం జిల్లాకు , తెలంగాణ రాష్ట్రానికి, గర్వకారణంగా నిలుస్తుంది. గత సంవత్సరం 2024లో యూనివర్సిటీ జాతీయస్థాయి ఉషు పోటీలలో మూడవ బహుమతి బ్రాంజ్ మెడల్ ను గెలుచుకోవడం జరిగింది. రెండవ సారి ఇప్పుడు జరిగిన ఫిబ్రవరి 22 – ఫిబ్రవరి 27 వరకు జరిగిన చండీగర్లో జాతీయస్థాయి క్రీడలలో ద్వితీయ బహుమతిని (సిల్వర్ మెడలను) సాధించడం జరిగింది. పోడకంటి పవిత్ర చారి నాన్ – దావో ఈవెంట్లో జాతీయస్థాయిలో (సిల్వర్ మెడల్) ద్వితీయ బహుమతి సాధించడం జరిగిందని సీనియర్ ఖమ్మం జిల్లా ఉషు కోచ్ పి పరిపూర్ణాచారి తెలిపారు సిల్వర్ మెడల్ సాధించిన పవిత్ర చారిని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీపిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రత్యేకంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు జిల్లా యుజన మరియు క్రీడల అధికారి టి సునీల్ కుమార్ రెడ్డి క్రీడాకారిణికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా స్టేడియం అధికారులు పలు క్రీడల సిబ్బంది జాతీయస్థాయి ద్వితీయ బహుమతి పొందిన పవిత్ర చారి కి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# ప్రతి జర్నలిస్టు కుటుంబం హెల్త్ కార్డులు పొందాలి

**-హెల్త్ కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**-ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు ప్రత్యేక క్యాంపు**

అక్షర విజేత ఖమ్మం :

ప్రతి జర్నలిస్టు కుటుంబం తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి.జె.ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... కంటికి నిద్ర లేకుండా రాత్రింబవళ్లు విధి నిర్వహణలో ఉంటూ, ఊరుకుల పరుకుల జీవితంలో ఉంటున్న జర్నలిస్టులు తప్పకుండా హెల్త్ కార్డు కలిగి ఉండాలని సూచించారు.ఎవరో వస్తారు.. మరెవరో ఆదుకుంటారో ఆదుకుంటారని వారికోసం ఎదురు చూస్తే ప్రయోజనం ఉండదని, మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఐదు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా ఈ కార్డు ద్వారా పొందవచ్చని, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ కమిటీ




ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డుల జారీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సెంటర్ వద్ద ఆధార్ కార్డు నెంబర్, దానికి అనుసంధానం అయి ఉన్న ఫోన్ నెంబర్ ఓటిపి చెప్పి వెంటనే హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సంక్షేమం వారి శ్రేయసే ముఖ్యమని అటువంటి కార్యక్రమాలను తమ టీజెఎఫ్ యూనియన్ నిరంతరం ముందు ఉండి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజెఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, యూనియన్ నాయకులు అంతోటి శ్రీనివాస్, కె. గోవింద్, ఉల్లోజి రమేష్, రోషి రెడ్డి, ఎస్ డి న్యూస్ యాదగిరి, పిసి డబ్ల్యు నరేష్, జీకే న్యూస్ నరేష్, కంప్యూటర్ టెక్నికల్ ఇంచార్జ్ వెంకట్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం







**అక్షర విజేత ఖమ్మం :**

జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు జిల్లా పంచాయతి అధికారి ఆశాలత, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ బాబు రత్నాకర్ చిన్నపిల్లల విభాగం, డాక్టర్ కిరణ్ డిప్యూటీ సూపరింటెండెంట్, డాక్టర్ రామారావు ప్రోగ్రామింగ్ ఆఫీసర్ నిసీది, డాక్టర్ వెంకటరమణ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ మలేరియా, ఆర్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ రావు హాజరు అయ్యారు. క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు క్షయ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. 2 వారాలకు మించి దగ్గు ఉన్న, రాత్రి పూట చమటలు పట్టిన, ఆకలి మందగించటం వంటివి క్షయ వ్యాధి లక్షణాలనీ సూచించారు. పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రం వద్ద ఉచితంగా తేమాడ పరీక్ష చేయించుకోవాలి అన్నారు. టిబి నిర్ధారణ అనంతరం మీకు ఉచితంగా టీబీ మందులు ఆశ కార్యకర్త ద్వారా నేరుగా మీ ఇంటికి పంపించటం జరుగుతుంది అని చెప్పారు మరియు చికిత్స విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా పోషకాహార నిమిత్తం ప్రతి నెల రు.1,000/- క్షయ రోగి యొక్క బ్యాంక్ అకౌంట్స్ లోకి జమ చెయ్యడం జరుగుతుంది అని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే 35 గ్రామ పంచయతిలను క్షయ రహిత గ్రామ పంచాయతీలుగా ప్రకటించడం జరిగింది. టీబీ నీక్షయ మిత్ర గా ముగ్గురు టీబీ వ్యాధి గ్రస్తులకు పోషకాహార సామగ్రిని డాక్టర్ సుబ్బారావు వారికి పోషణ నిమిత్తం ఒక నెలకు సరిపడ సరుకులను వారికి అందించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ క్షయ వ్యాధి నీ అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని టీబీ వ్యాధి లక్షణాలు చికిత్స విధానం గురించి వివరించారు. జిల్లా పంచాయతి అధికారి ఆశాలత మాట్లాడుతూ క్షయ వ్యాధి నీ అరికట్టడంలో వారు కూడా తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని ప్రతి నెల టీబీ వ్యాధి పైన సమీక్ష కూడా చేస్తామని తెలిపారు. అనంతరం నర్సింగ్ కళాశాల విద్యార్థులు టీబీ వ్యాధి గురించి మాట్లాడారు . జిల్లా క్షయ నివారణ అధికారి గారు టీబీ వ్యాధి గురించి మరియు జబ్బు బారిన పడ్డాక తీసుకోవాల్సిన జాగ్రతల గురించి చక్కగా మాట్లాడిన సంజనా సత్తుపల్లీ ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విధ్యర్థినికి మొదటి బహుమతిగా 1,000/- పారితోషికం అందించారు. ఏంజెల్, మమత నర్సింగ్ కాలేజీ ఖమ్మం విద్యార్థినికి రెండవ బహుమతిగా 500/- అందిచారు, మరియు టీబీ వ్యాధి గురించి చక్కని పోస్టర్ తాయారు చేసిన మమత మెడికల్ కాలేజీ విద్యార్థినికి ప్రశంసా పత్రాన్ని అందించారు, టీబీ చాంపియన్ అనగా టిబి వ్యాధి నుండి పూర్తిగా చికిత్స అయిపోయిన వ్యక్తి తనకు టీబీ వచ్చాక ఎలాంటి సమస్యలు వచ్చాయో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారో మందులు వేసుకున్నప్పుడు ఎలా ఉండాలో వివరించారు. అనంతరం టీబీ వ్యాధి నిర్మూలనకు కృషి చేసిన సిబ్బందికి ఆశ లకు, ఏఎన్ఎంలకు, హెల్త్ సూపర్వైజర్ లకు, అవార్డ్ లను అందించారు. ఈ కార్యక్రమంలో మమత కళాశాల నర్సింగ్ విద్యార్థులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, అభ్యుదయ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, పులిపాటి నర్సింగ్ విద్యార్థులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, సతుపల్లీ విద్యార్థులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం... 30 ఏళ్ల కల సాకారం

**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యన్ని మనోహర్ రెడ్డి**

**-మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం**

**-చేసిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**

**-మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు**



**అక్షర విజేత, తాండూరు**

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం... 30 ఏళ్ల కల సాకారం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో బిల్లు అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సొమవారంరోజు బషీరాబాద్ మండల దామర్ చెడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మా ర్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్సీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మజీ సర్పంచ్ నర్సిరెడ్డి మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, కిష్టప్ప,శ్రీశైలం,క్రిష్ణ నర్సింలు, నర్సింలు అంజిలప్ప, ఎర్రబాబు, అంజిలప్ప,ఆశయం విలేకరి శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో చేయని ఎస్సీ వర్గీకరణ బిల్లు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. 30 సంవత్సరాల కష్టపడ్డ మందకృష్ణ మాదిగ గారి కల నెరవేరిందని అన్నారు. బీసీలకు కూడా 42% రిజర్వేషన్ అమలు చేయడం జరిగిందని విద్య, ఉద్యోగం, రాజకీయపరంగా ఇప్పుడు అమలు చేసినటువంటి రిజర్వేషన్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదరం రాజనర్సింహ,ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఎస్సీ కాలనీలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్లు వేసుకొని కాలనీలో అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా వర్గీకరణ చేస్తామని చెప్పారు చేసి చూపించారు ఆ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్ల శివకుమార్ చాన్ షాషా, వడ్డే హనుమంతు అర్జున్ ,ఫయాజ్, సురేష్ గౌడ్, ఫయాజ్ జగదీష్, వడ్ల శామప్ప, మహిళలు, గ్రామ పెద్దలు గ్రామ యువకులు, కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**- సిపిఎం ఆధ్వర్యంలో తరలివచ్చిన ప్రజలు ప్రదర్శన**

**అక్షర విజేత తిరుమలాయపాలెం**



ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎండిఓ ఆఫీస్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో మహాధర్నా తిరుమలాయపాలెం మండల లంలో మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గత వారం రోజులుగా గ్రామాల్లో సర్వే నిర్వహించి ఆ యొక్క సర్వేలో తేలిన సమస్యలపై మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా మహా ప్రదర్శన నిర్మించారు ప్రధానంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 130 మందికి ప్లాట్లు ఇచ్చారు కానీ స్థలాలు చూపెట్టకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని డబుల్ బెడ్ రూమ్ వాసులకు పొజిషన్ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల హక్కుదారుల గా ఉండలేకపోతున్నారు మండలంలో గోపాయగూడెంలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పబ్లిక్ టాయిలెట్ ఎస్ బి ఐ బ్యాంకు మండల కేంద్రానికి అభివృద్ధికి నిధులు కేటాయించాలని మండలంలో కొత్త ఇండ్లు మంజూరు చేయాలని రేషన్ కార్డులు పెన్షన్లు 200 యూనిట్లు కరెంటు 500 గ్యాస్ పథకం ఇంటి స్థలం యొక్క సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున తరలివచ్చారు ఈ యొక్క ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పాల్గొన ప్రసంగించారు బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రజలందరూ ఇండ్లు కట్టుకోవడం కోసం ఎదురుచూస్తున్న కాలనీలు మంజూరు కావడం లేదని చాలా కాలనీలలో ఇంటికొక పట్టా కప్పుకొని నివసించాల్సిన పరిస్థితి వచ్చిందని భూమి సమస్యలు పట్టాలు రాక సమస్యలు పేరుకుపోయాయని మండల కేంద్రంలో జిల్లా లో అత్యంత వెనుకబడిన మండల కేంద్రం ఉన్నదని దాని అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందుగా డబల్ బెడ్ రూమ్ దగ్గర నుంచి భారీ ప్రదర్శన ఎండిఓ ఆఫీస్ వరకు నిర్వహించారు అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ పీవీ రామకృష్ణకు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు బసీరుద్దీన్ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను దాసరి మహేందర్ తుళ్లూరు నాగేశ్వరరావు అంగిరేకుల నరసయ్య కొత్తపల్లి వెంకన్న వశపొంగు వీరన్న వేగినాటి మంగతాయి దొండేటి సుగుణమ్మ నెరుసుల వెంకటేష్ సోము పొంగు రాము కొమ్ము వెంకన్న తంగేళ్ల రమేష్ పుట్టల గురువయ్య సిద్దుల వెంకన్న గుండమల్ల ఉపేందర్ షేక్ ఖాసీం సరోజన ఉపేంద్ర మద్దినేని శ్రీనివాస్ కోడి లింగయ్య చాగంటి శ్రీను రాంబాబు ప్రభాకర్ పుసులూరి వీరభద్రం గోపోజు రవి, పప్పుల ప్రసాద్ ఉపేందర్ కాంపాటి బాబురావు దొండేటి నిర్మల్ రావు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సర్వీసు అవార్డులు



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి**

కేఎంసిలో క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఉత్తమ సర్వీస్ చేసినందుకుగాను రేడియోగ్రాఫర్ మల్లక్కపేట్ గ్రామానికి చెందిన రసమల్ల కృష్ణ కి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య గారు అభినందిస్తూ ఉత్తమ సర్వీస్ అవార్డు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా %ణవీనా% అప్పయ్య మరియు లలిత దేవి తదితరులు పాల్గొన్నారు

# మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో రైతులకు స్ప్రింక్లర్ పైపులు అందజేత



**అక్షర విజేత వీపనగండ్ల:**

వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో గతంలో డిడి కట్టిన 33 మంది రైతులకు బయోటెక్ కంపెనీ ద్వారా ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 25 స్ప్రింక్లర్ పైప్ లు,5 నల్లాలు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గ ఆదేశాల మేరకు నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ,హార్టికల్చర్ అధికారులు కృష్ణ, లబ్ధిదారులైన రైతులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఏబిటి కంపెనీ ఉద్యోగి అంజి,కల్వరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత దయాకర్,మండ్ల రాముడు, ఈలకత్తి ఆంజనేయులు,దేరంగుల ఆంజనేయులు,బత్తుల రంజిత్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు ఈనెల 28న శంకుస్థాపన.

**-ఏర్పాట్లను పరిశీలించిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో వ్యవసాయ సహకార సంఘంనికి చెందిన స్థలంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రైతుల కోసం కూరగాయల మార్కెట్ ఏర్పాటు కోసం ఈ నెల 28వ తేదీ శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం ఉన్నందున ఏర్పాట్లను, నోముల గ్రామంలో ఉన్న సహకార సంఘం స్థలాన్ని మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జెనిగే వెంకటేష్ యాదవ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం ఆరుట్ల గ్రామంలో ఉన్న సహకార సంఘం స్థలంలో ఈ నెల 28వ తేది రోజు శుక్రవారం ఉదయం 10 గంటలకు కూరగాయల మార్కెట్ షెడ్ల ఏర్పాటు శంఖు స్థాపన ఉంటుంది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, భువగిరి పార్లమెంట్ సభ్యుడు చామాల కిరణ్ కుమార్ రెడ్డి శంఖు స్థాపన భూమి పూజ చేస్తారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వివిధ మండలాల సహకార సంఘం చైర్మన్ లు, మంచాల సహకార సంఘం పాలకమండలి సభ్యులు హాజరు అవుతారు కావున మంచాల మండలంలోని రైతులు, వివిధ పార్టీల నాయకులు హాజరై శంకుస్థాపన కార్యక్రమం విజయవంతంచేయలి అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు ఎస్ వేణుగోపాల్ ఎంపీ యుపిఎస్ నేల్వలపల్లి చింతపల్లి మండలం విద్యా అధికారి సస్పెండ్ ఉత్తర్వులు జారీ...

**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**



దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం ప్రభుత్వ సేవలు ఎస్. వేణు గోపాల్, ప్రధానోపాధ్యాయుడు, ఎంపీ యుపిఎస్ నెల్వలపల్లి, చింతపల్లి అధికారుల పట్ల అనాగరికత,లోపం, నిర్లక్ష్యం, విధులలో నిర్లిప్తత చూపించడంవల్ల సేవల నుండి సస్పెండ్షన్ ఉత్తర్వులు అధికారుల నిర్లక్ష్యం మరియు విధుల పట్ల నిర్లిప్తతతో, మహిళా ఉపాధ్యాయులకు మానసిక వేధింపులు కలిగించడం, పాఠశాల నిబంధనలను పాటించకపోవడం, రికార్డులను సరిగ్గా నిర్వహించకపోవడం, అమర్యాదగా ప్రవర్తించడం, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయకపోవడం, పాఠశాల సమయాల్లో విద్యార్థులను సినిమాలకు తీసుకెళ్లడం మరియు వారికి తినుబండారాలు అందించడం వంటి చర్యల కారణంగా ఎస్. వేణు గోపాల్ పై చర్యలు తీసుకోవాలని నిర్ణయించబడింది.తెలంగాణ సివిల్ సర్వీసెస్ సీసీఏ నిబంధనలు, 1991 ప్రకారం, ఆయనపై అనుశాసన చర్యలు చేపట్టడం అవసరంగా భావించబడింది. అందువల్ల, పబ్లిక్ ఇంటరెస్ట్ దృష్ట్యా, ఎస్. వేణు గోపాల్ ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నాము.ప్రత్యేక ఉత్తర్వులు.

# టిఎన్జీవోస్ ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడిగా బెజ్జంకి ప్రభాకరాచారి

**అక్షర విజేత ఖమ్మం:**



టీఎన్జీవోస్ భవన్లో జరిగిన ఖమ్మం నగర కమిటీ కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులు నగర కమిటీ అధ్యక్షుడుగా ఉన్న రమణా యాదవ్ రిటైర్మెంట్ అవటంతో ఖాళీ అయిన అధ్యక్ష స్థానాన్ని టీఎన్జీవోస్ నగర కమిటీ అధ్యక్షుడిగా బెజ్జంకి ప్రభాకరాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నగర కమిటీ తీర్మానాన్ని టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావుకు అందజేశారు. టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ ప్రభాకరాచారికి ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు . మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ ఉద్యోగుల సమస్యలపై గత 15 సంవత్సరాలుగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్న ప్రభాకరాచారిని ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఖమ్మం నగర కమిటీ కార్యవర్గాన్ని గుంటుపల్లి శ్రీనివాసరావు అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే పరమావధిగా టిఎన్జీవోస్ యూనియన్ పని చేస్తుందని ఉద్యోగులకు అందుబాటులో ఉండి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కృషి చేయవలసిందిగా ఖమ్మం నగర కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, దుర్గాప్రసాద్, జెడ్ ఎస్ జైపాల్ విజయ్ కుమార్, శ్రీధర్ సింగ్ తాళ్లూరి శ్రీకాంత్, కరణ్ సింగ్, రాధా కృష్ణ,ఎర్రమల్ల శ్రీనివాసరావు,రుక్మారావు,కోమలి,ఖమ్మం నగర కమిటీ కార్యదర్శి ఆంజనేయులు,శంకర్,రవికుమార్ ,

శ్వేత,కాంతారావుదిలిప్,ఉదయ్,శ్రావణి,రఫీ ,కిరణ్,ప్రసన్నకుమార్,పృధ్వీ, ప్రవీణ్ మొదలగువారు పాల్గొన్నారు.







# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





**అక్షర విజేత కామేపల్లి :**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశువుల సంత ఎదురుగా శ్రీ విజయదుర్గా ఫిల్లింగ్ స్టేషన్ వారి నూతన పెట్రోల్ బంక్ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు ధరావత్ బాలు, ధరావత్ హరిత కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండాయిగూడెం పిఏసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తండ్రిగారైన ధనియాకుల వీరయ్య గారి దశదిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, బానోత్ నరసింహ నాయక్, బానోత్ కస్తూరిబాయి మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, సామినేని మోహన్ రావు బాదావత్ నాగరాజు బత్తుల వీరబాబు, చల్ల మల్లయ్య బండి ఉపేందర్ మొగిలి శ్రీను చిట్టిబాబు, పాటిబండ ప్రసాదు చింటూ దండగల దేవేంద్ర, కొమ్మి నేని శ్రీను, కొమ్మినేని అప్పారావు, దొడ్డ ఏసు మరియు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలం.

**- వ్యవసాయానికి భారీ కోత.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**




సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు- ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు.అనే అంశంపై సిఐటియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏం. పరమేశ్వర ఆచార్య అధ్యక్షతన ఈ సమావేశానికి సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు గణేష్ లు పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పేదలకు వ్యతిరేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని ఈ బడ్జెట్లో సంపన్నులను మరింత సంపన్నులుగా చేసేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని విమర్శించారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా పదివేల కోట్ల రూపాయలు బడ్జెట్ తగ్గించి పెట్టారని, ఎరువుల సబ్సిడీకి 11,000 కోట్లు కోత పెట్టారని, ఉపాధి హామీకి ?3,000 కోట్లు తగ్గించారు . సంక్షేమ పథకాలకు కోతలు, కార్పొరేట్లకు ఇచ్చే రాయితీలు విపరీతంగా పెంచాలని విమర్శించారు. పారిశ్రామికరం గారికి తక్కువ నిధులు ఇచ్చి, పారిశ్రామిక ఆధిపతులు లకు రాయితీలు ఎక్కువ ఇచ్చారని విమర్శించారు. స్కీం వర్కర్లు అంగన్వాడీలు, ఆశా వర్కర్లు ,మధ్యాహ్న భోజన కార్మికులు తదితర కోటి మంది కార్మికులను కార్మికులుగా గుర్తించాలని ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 2013లో 45వ సమావేశంలో తీర్మానం చేసిన నేటికీ కార్మికులుగా గుర్తించలేదని విమర్శించారు. ఎలాంటి వేతనాలు పెంచలేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే చర్యలు చేపట్టలేదని అన్నారు. షెడ్యూలు కులాలు జనాభా 16 శాతం ఉన్నది ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం 16% నిధులు కేటాయించాలి కానీ ఐదు శాతం మాత్రమే బడ్జెట్లో కేటాయించారు. గిరిజనులకు ఏడు శాతం జనాభా ఉన్నది ఏడు శాతం నిధులు కేటాయించాలి కేవలం రెండు శాతం మాత్రమే నిధులు కేటాయించారు .ఇది అన్యాయం అన్నారు. రాష్ట్ర బడ్జెట్ వాగ్దానాలు ఎక్కువ అమలు తక్కువ అన్నట్టుగా ఉంది .రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ప్రకటించి అమలులో వెనుకబడిందని విమర్శించారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటా ,విభజన హామీల అమలు అందుకు తగిన విధంగా కేటాయింపులు లేవని అన్నారు . శాసనసభలో ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ను 3 04865 కోట్ల ప్రతిపాదించారని, అందులో మహాలక్ష్మి పథకానికి అర్హులైన వారు రాష్ట్రంలో సుమారు ఒక కోటి పది లక్షల మంది ఉంటే 50 శాతం కుటుంబాలకు మహిళలకు 20వేల చొప్పున ఇచ్చిన ఏడాదికి 10,008 కోట్లు ఇవ్వాల్సి న అవసరం ఉందన్నారు. కానీ ఈ బడ్జెట్లో కేవలం 4206 కోట్లు మాత్రమే కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇండ్లు లేని వారు సుమారు 30 లక్షల మంది ఉన్నారని, వీరందరికీ ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని కేటాయించిన నిధులతో ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామంటూ వ్యవసాయ కూలీలను నమ్మబలికి బడ్జెట్ ప్రతిపాదనలో మాత్రం మొండి చేయి చూపారని విమర్శించారు. గృహ జ్యోతి ,చేయూత ,రైతు భరోసా తదితర పథకాలు వాగ్దానాలు అమలుకు అరకొర నిధులు కేటాయించి ఇది ప్రజారంజక బడ్జెట్ అని ఊదరగొడుతున్నారని విమర్శించారు. ఇది పూర్తిగా సంపన్నుల కు లాభాలను పెంచి పేదలకు బికారులుగా చేసే బడ్జెట్ అని విమర్శించారు. రాష్ట్రం నుండి బిజెపి పార్లమెంటు సభ్యులుగా ఎనిమిది మంది గెలిసిన ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి రావలసిన నిధులను రాబట్ట లేకపోయారని విమర్శించారు. రాష్ట్ర విభజన హామీలను గాలి కొదిలేసారని గుర్తు చేశారు. రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఐఎం, హై స్పీడ్ రైల్వే ట్రాక్ లకు నిధుల ఊసే లేదని విమర్శించారు. ప్రధాని మోడీ దేశంలో 25 కోట్ల మందిని దారిద్రరేఖకు దిగకు తెచ్చామని చెప్తూనే ,2029 వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారని గుర్తు చేశారు. అంటే 80 కోట్ల మంది దారిద్ర రేఖకు దిగువన ఉన్నట్లేగా, విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా మూడు శాతం లోపే నిధులు కేటాయింపులు చేశారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలో కార్మికులు, పేదలకు అనుకూలంగా సవరణలు చేయాలని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, సిపిఎం నాయకులు గంధం మదన్, గంధం గట్టయ్య, నందిమల్ల రాములు, ఎల్. బిసన్న, పడిగన్న తదితరులు పాల్గొన్నారు

# తండ్రికి తలకొరివి పెట్టిన తనయ



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

తండ్రి అకాల మరణం చెందటంతో కుమార్తె కర్మకాండ నిర్వహించి తండ్రి రుణం తీర్చుకున్న ఘటన ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.శీలం సంజీవరెడ్డ అకాల మరణం చెందటంతో ఆయనకు కర్మ కాండలు నిర్వహించేందుకు కుమారులు లేకపోవడంతో ఆ బాధ్యతను కుమార్తె చేపట్టి తండ్రి చితికి నిప్పంటించి తండ్రి రుణం తీర్చుకుంది. కుమారులు లేని లోటును తీర్చిందని గ్రామస్తులు ప్రశంసించారు. ఎంత ధనికుడైన దరిద్రుడైన తల కొరివి పెట్టి కొడుకు పుట్టాలని ఎన్నో మొక్కులు,పూజలు పునస్కరాలు చేసి తుదకు పుత్రుడు పుట్టిన పుత్ర రత్నం తల్లిదండ్రులను ఆలనా పాలన చూడకుండా ఎక్కడెక్కడో వదిలేసి చివరకు దిక్కుమాలిన చావు చస్తున్నా ఘటనలు కోకొల్లలు అలాంటి ఈ రోజుల్లో తండ్రి కర్మ కాండ్ల ఒక ఆడపిల్ల నిర్వహించడం అంటే తండ్రి పై మమకారం ఎంత ఉందో చెప్పకనే చెబుతుంది.ఇలాంటి ఘటనలు అరుదుగా జరుగుతుంటాయి అయినా తండ్రి రుణం తీర్చుకున్నందుకు మనం అభినందించాల్సిందే

# దేవరకొండ నియోజవర్గ ప్రజలు ఏ ఆపదలో ఉన్న కాపాడుకుంటాం జనసేన పార్టీ ఇంచార్జ్ సేవలల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్...

**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**



దేవరకొండ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో లచ్చిరాం స్వప్న దంపతులకు మూడో కాన్పు 9 నెలలు గడిచి కడుపునొప్పి రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి రాత్రి 11 గంటలకు తీసుకురావడం జరిగింది. డ్యూటీ డాక్టర్ స్వప్నని రిపోర్ట్ చూడగా బ్లడ్ తక్కువ ఉండడంతో బ్లడ్ కావాలని కుటుంబ సభ్యులకు చెప్పడంతో అదే సమయంలో జనసేన పార్టీ సేవాలాల్ బంజర సంఘం రాష్ట్ర చందు నాయక్ బ్లడ్ కావాలని తెలియజేయగానే హటాహుటిన చందు నాయక్ టీం సభ్యులతో ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విషయం తెలుసుకోగా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నలగొండ పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్ళమని చెప్పడంతో వెళ్లే సమయానికి నొప్పులు బాగా రావడంతో ప్రైవేట్ హాస్పిటల్లో డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో వెంటనే స్వప్నకు ఆపరేషన్ చేసి తల్లి బిడ్డకు రక్షించడం జరిగింది ఏ పరిస్థితిలోనైనా చందు నాయక్ విషయం తెలియ చేయగానే స్పందించినందుకు చందు నాయక్ కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# నవరస ఫ్యామిలీ దాబా రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎస్ ఐ. మధుబాబు.

**అక్షర విజేత బోనకల్ :**

మండల కేంద్రం లో సినిమాహాల్ సెంటర్ లో బోనకల్ గ్రామానికి చెందిన నందమూరి సత్యనారాయణ,గుడిమళ్ళ కళ్యాణ్ లచే సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన నవరస ఫ్యామిలీ దాబా రెస్టారెంట్ ను బోనకల్ ఎస్.ఐ కడగండ్ల మధు బాబు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.డైనింగ్ హాల్ ను ప్రముఖ వ్యాపార వేత్త చావా వెంకటేశ్వరావు ,స్టోర్ రూమ్ ను స్టాంప్ రైటర్ గుండపనేని సుధాకర్, వంటగదిని రావు ట్ల సత్యనారాయణ ప్రారంభించారు.వారి వ్యాపారం లాభాసాటిగా నడవాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా దాబా యజమానులు మాట్లాడుతూ మా వద్ద అన్ని రకముల రుచికరమైన బిర్యానీ,లు, పాస్ట్ ఫుడ్ తక్కువ ధరలకు అందిస్తున్నామని, మండల ప్రజలు మా దాబా కు విచ్చేసి మా వ్యాపారం కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధినేని హనుమంత రావు, గాలి దుర్గారావు, పోటు వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, పాపారావు,తదితరులు పాల్గొని యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు.









# జిల్లా కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్ కలిసిన

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు





**అక్షర విజేత ఖమ్మం :**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ ఆధ్వర్యంలో పార్లమెంటు మరియు అసెంబ్లీ ఎలక్షన్లలో ఎట్ ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి,వివిటి,ఎం సి సి,ఎం సి ఎం సి , సెక్టోరియాల్ ఆఫీసర్స్ అసిస్టెంట్ ఎక్సపెన్డిచర్ ఒబ్సెర్వర్స్ గా డ్యూటీ చేసిన సుమారు 200 మంది గెజిటెడ్ ఆఫీసర్స్ కు ఈరోజు వరకు కూడా వారికి ఒక నెల హానరరిమ్ రాలేదు.. చీఫ్ ఎలక్షన్ ఎలెక్టోరల్ ఈ.ఓ. సెక్రెటరీ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ వారి ఆదేశాల మేరకు 25 /3/2025 లోపు మరల వారికి సంబంధించిన సమాచారం పంపించమని అడగడం జరిగింది . ఇదే విషయమై ఈ రోజున గౌరవ జిల్లా కలెక్టర్ కి మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ కి రెప్రెజెంటేషన్ ఇవ్వటం జరిగింది. కలెక్టర్ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి అందరి వివరాలు సేకరించి హైదరాబాద్ పంపిస్తామని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోదుగ వేలాద్రి జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ , ఇరిగేషన్ డి ఈ లు రాంప్రసాద్, రత్నాకర్, వ్యవసాయ శాఖ అధికారులు భాస్కర్, పవన్, శ్రీనివాస్, ఐసిడిఎస్ అడిషనల్ సిడిపిఓస్ ఉదయశ్రీ, శివకుమారి మరియు వివిధ శాఖల నుంచి సుమారు 40 మంది గెజిటెడ్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం అని రెండు భవనాలను కూల్చిన అధికారులు.






## -59 జీవో రద్దు కాకుండా ప్రాసెస్ లో ఉన్నప్పటికీ కూడా అయిందని కూల్చడం జరిగింది.

**అక్షరవిజేత ,చిన్నంబావి :**

చిన్నంబావి మండలంలో 195 సర్వే నెంబర్ కు సంబంధించిన 19 గుంటల భూమిని 2013లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పటికీ కూడా ప్రభుత్వ భూమి అని అధికారులు తేల్చి చెప్పడంతో 59 జీవో కింద అక్రమ క్రమబద్ధీకరణ అని మేకల కృష్ణ తండ్రి పాపన్న కు సంబంధించిన రెండు రూములను కూడా నేలమట్టం చేయడం జరిగింది అధికార పార్టీ కి చెందిన మంత్రి జూపల్లి కృష్ణారావు వత్తిడితో వనపర్తి కలెక్టర్ ఆర్డర్ ఇచ్చారని ఎమ్మార్వో ఇక్బాల్ ఎంపీడీవో రమణారావు పంచాయతీ కార్యదర్శి కవిత వీరందరూ తమ సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో నేలమట్టం చేయడం జరిగింది.ఇలాంటి అక్రమ కట్టడాలు చిన్నంబావిలో దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్నో భవనాలు వెలసినప్పటికీ కూడా వాటిని ముట్టుకోకుండా ఈ 19 గుంటల భూమిలో మేకల కృష్ణకు 10 గుంటలు మాజీ జెడ్పిటిసి భర్త చిన్నారెడ్డి మీద 10 గుంటలు భూమి ఉన్నప్పటికీ మేకల కృష్ణ చిన్నారెడ్డికి స్టే అడర్ ఉన్నప్పటికీ కూడా మంత్రి వత్తిడితో ఈరోజు కూల్చడం జరిగింది. మరి ఇదే దేవాదాయ శాఖ కు సంబంధించిన భూమి ఎక్కడ వ్యవసాయం చేయనప్పటికీ కూడా మంత్రివర్యులు ఆరు ఎకరాలు ఓవర్సీ తీసుకోవడం జరిగింది. అదేవిధంగా ఇదే చిన్నంబావి చౌరస్తాలో దేవదాయ శాఖ భూమిలో ఎన్నో అక్రమ కట్టడాలు వెలిసినప్పటికీ కూడా వాటిని మాత్రం ముట్టుకోకుండా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎలాంటి అనుమతులు లేకుండా కట్టిన వాటిని కూడా ఈరోజు పట్టించుకోవడం లేదు నిరుపేదలైన యాదవ కుటుంబాన్ని ఈరోజు టార్గెట్ చేసుకొని కూల గొట్టడం జరిగింది.

# బోడుప్పల్లో దోమల దండయాత్ర..





## - దోమల అడ్డ రాచెరువు- డంపింగ్ యార్డ్.
## -మొద్దు నిద్రలో నగరపాలక సంస్థ.
## -అనారోగ్య సమస్యలతో 12 , 13 డివిజన్ ప్రజలు.పనిచేయని పాగింగ్
## -యంత్రాలు-రెచ్చిపోతున్న దోమలు .

**అక్షర విజేత /మేడిపల్లి/**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకప్పుడు ఉత్తమ మున్సిపల్ కార్పొరేషన్ గా జాతీయస్థాయిలో అవార్డు పొందింది. నగరానికి ఏమైందో అన్నట్టుగా అన్ని డివిజన్లో కూడా దోమల బెడద ఎక్కువైంది. ముఖ్యంగా 12వ డివిజన్లో రా చెరువు చుట్టుపక్కల పారిశుద్ధ్య పనులు సరిగా చేయకపోవడం వల్ల వ్యర్థాలు పేర్కొని దోమలకు అడ్డగా మారిపోయింది.

దీనివల్ల అంబేద్కర్ నగర్ దేవేందర్ నగర్ మల్లయ్య నగర్ రాజీవ్ నగర్ కాలనీలలో నివసిస్తున్న ప్రజలు దోమల వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలకు లోనవుతున్నారు.. బోడుప్పల్ డంపింగ్ యార్డ్ పరిస్థితి కూడా అలానే ఉంది ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగించకపోవడం మరియు చుట్టుపక్కల కూడా వ్యర్థాలు పేర్కొని పోవడం వల్ల వాటిని పారిశుద్ధ కార్మికులు తొలగించకపోవడం దోమలకు ఆవాసాలుగా మారాయి ..చీకటి పడితే చాలు దోమలు హల్చల్ చేయడం ప్రజలు దుకాణదారులు ఎటువంటి పనులు కూడా చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. దోమల కాటు వల్ల డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాలతో దేవేందర్ నగర్ రాజీవ్ నగర్ సాయి నగర్ కాలనీ చుట్టుపక్కల కాలనీలా ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. పాలకవర్గం పదవి కాలం ముగిసిన తర్వాత నగరపాలక సంస్థ దోమల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు . నగరపాలక సంస్థకు దోమల నివారణకు ఉపయోగించే పాగింగ్ యంత్రాలు ఉన్నా కూడా వాటిని అసలు వినియోగించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు . నగర పాలక సంస్థ ఇప్పటికైనా మేల్కొని రా చెరువు చుట్టుపక్కల పేర్కొన్న వ్యర్థాలను తొలగించాలని అదేవిధంగా డంపింగ్ యార్డ్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని దాని చుట్టుపక్కల ప్రధాన రహదారి వెంబడి వ్యర్థాలను పడేస్తున్న వాహనదారులపై కూడా చర్యలు తీసుకోవాలి .ముఖ్యంగా డ్రైనేజీలలో వ్యర్థాలను వెంటనే తొలగించడం వల్ల దోమలకు నీటి ఆవాసం లేకుండా పోతుంది. దోమల నివారణకు పాగింగ్ యంత్రాలను రెగ్యులర్గా వినియోగించడం వల్ల దోమలను నివారించవచ్చు ప్రజలను అనారోగ్య సమస్యల నుండి కాపాడే అవకాశం ఉంటుందని కాలనీల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు..పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు నగరపాలక సంస్థ కూడా వీటిపై దృష్టి సాధించి మొదటగా దోమలపై యుద్ధాన్ని ప్రకటించాలని బోడుప్పల్ ప్రజలందరూ కోరుకుంటున్నారు..ఆరోగ్యమే మహాభాగ్యం సూక్తిని నగరపాలక సంస్థ ఆచరించాలి.

## అలియన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండల కేంద్రంలో అల్లీయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఆంజనేయ స్వామి మాల దారులకు 25కిలోల బియ్యాన్ని అల్లీయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ కుమార్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కీసరి కనుకయ్య అల్లీయన్స్ సెక్రటరీ కునబోయిన బాలరాజు, బండారి నర్సయ్య, బత్తిని రాహుల్,బత్తిని అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండలంలోని రామోజీపేటకు చెందిన 5 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత పాఠశాల పెద్ద లింగాపూర్ ను సందర్శించి అక్కడ ఉన్న విద్యావసతులను వంటశాలను, ల్యాబ్స్, లైబ్రరీ, ఆట స్థలము, వాటర్ ప్లాంట్స్, కంప్యూటర్ రూమ్, స్టాఫ్ రూమ్ డిజిటల్ క్లాసులకు సంబంధించిన ప్యానెల్ బోర్డు వాటి మీద పాఠాలు ఎలా బోధిస్తున్నారు అనే అన్ని రకాల అంశాలను దాదాపు రెండు గంటలు ఫీల్డ్ ట్రిప్ ద్వారా పరిశీలించారు. పిల్లలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వచ్చే సంవత్సరం ఇదే పాఠశాలలో అడ్మిషన్లు పొందుతామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొమ్ము రమేష్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మంద పద్మలత, మోలుగూరి అరుణ, అల్గొండ ఉమాదేవి, సూరంపల్లి శ్రీనివాస్ జోగుల పూర్ణిమ చిలుక రోజ, కుర్రు అంజలి అదేవిధంగా రామోజీపేట ప్రధానోపాధ్యాయులు సుధాకర్ శర్మ,ఉపాధ్యాయురాలు నిర్మల దేవి,తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

తమ డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు అసెంబ్లీ ముట్టడి పిలుపుమేరకు వెళుతున్న మల్యాల మండల ఆశా వర్కర్లను ఆశ వర్కర్లను సోమవారం ఉదయం కొండగట్టు సమీపంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.అరెస్టుల పట్ల ఆశా వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు.

## సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### -జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి

### -సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు ఘన సన్మానం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో జెకె ఫంక్షన్ హాల్ లో సోమవారం పట్టణ, మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం నుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా మునుగోడు ప్రాంతానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నెల్లికంటి సత్యం ను ఎంపిక చేయడం హర్షణీయమని తెలిపారు. ఎమ్మెల్సీ ఉండడం వలన ఉమ్మడి జిల్లాకు న్యాయం జరుగుతుందని, ఈ పదవి సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని అన్నారు. ప్రజాసంఘాలు బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. త్వరలో సెప్టెంబర్ లో సిపిఐ పార్టీ జాతీయ మహాసభలు ఆగస్టులో, రాష్ట్ర మహాసభలు జూన్ లో జిల్లా మహాసభలు, ఏప్రిల్ శాఖ మహాసభలు, మే నెలలో మండల మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ గెలిపించుకోల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉస్నేల సృజన, సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు , రాష్ట్ర నాయకులు కెవిఎల్ , అనంతుల మల్లేశ్వరి, యల్లవుల రాములు, ధూళిపాల ధనంజయ నాయుడు, ఉస్తెల నారాయణరెడ్డి ఎల్లంల యాదగిరి, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శీను, పోకల వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, దేవరం మల్లేశ్వరి, బత్తినని హనుమంతరావు, గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు ,బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్ , నిమ్మల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా పోలీస్ ప్రజావాణి కార్యక్రమం

-పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఎస్పి గారు మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## సువార్తికులు చిలుకూరి బాలరాజు కు సైకిల్ బహుకరణ

-డా. పాల్ విశ్వనాథం హైదరాబాద్

-ప్రేమ స్వరూపి మినిస్ట్రీ వ్యవస్థాపకులు

-సైకిల్ అందజేస్తున్న పాస్టర్ టి. కిరణ్ బాబు మరియు పాస్టర్స్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట సోమవారం శాంతినగర్ బిషప్ దుర్గం ప్రభాకర్ నివాసం నందు ప్రేమ స్వరూపి మినిస్ట్రీ హైదరాబాద్ వ్యవస్థాపకులు డా. పాల్ విశ్వనాథం ఇటీవల కాలంలో సువార్తికులు చిలుకూరి బాలరాజు సైకిల్ పై సువార్త కు వెళ్లి వస్తుండగా యాక్సిడెంట్ అయి కోమాలోకి వెళ్లిన వ్యక్తినీ హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చేర్పించగా రెండు రోజుల తరువాత చనిపోయినాడని మార్చిరిలోకి డాక్టర్స్ పంపించగ, డాక్టర్స్ పోస్ట్ మఠం చేస్తుండగా యేసుక్రీస్తు దయవలన తిరిగి లేచినడనీ, గత 20 సంవత్సరాలనుండి సువార్త చేస్తున్నా బాలరాజు సైకిల్ పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యి పాడై పోగ, సువార్త కు తిరగటానికి తీవ్ర ఇబ్బంది పడడంతో పాస్టర్ రెవ టి. కిరణ్ బాబు గ్రామం హస్లా తండా, ఆత్మకూర్ యస్ మండలం వారు డా. పాల్ విశ్వనాథం ద్రుష్టి కి తీసుకెళ్లగా వారు రూ. 6200 /- పెట్టి సైకిల్ కోని ఇచ్చి బహుకరణ చేయమణి పంపించగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ ల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రెవ. పి. వి. బోయాజ్, పాస్టర్ బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవాకు పురస్కారం

-సేవా రత్న పురస్కారం అందుకున్న సత్యరాజ్ ఉపారప్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ స్థాపించి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల వాసి సత్యరాజ్ ఉపారపు సేవా రత్న పురస్కారం వరించింది సామాజిక సాహిత్య, సాంస్కృతిక, సేవాలి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన స్వర్ణ నంది సేవా రత్న పురస్కార ప్రాదానోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తొలి చైర్మన్ జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా సామాజిక సేవకులు సత్యరాజ్ ఉపారపు సేవా రత్న పురస్కారం అందుకున్నారు.వివిధ రంగాలలో సేవల%శీ%దిస్తున్న వారిని ఎంపిక చేసి ఈ అవార్డు లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రెండేళ్ల క్రితం రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ప్రారంభించి నాటి నుండి నేటి వరకు సామాజిక సేవలో నిమగ్నమై నిరు పేదలకు, విద్యార్థులకు, అవసరమైన వారికి సహాయం అందిస్తూ సామాజిక సేవలో ముందుంటున్నారు. అనేక మంది విద్యార్థులకు సరైన దశ దిశలను నిర్దేశిస్తూ వారిని చైతన్య పరుచుటకు కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆయన అందించిన సామాజిక సేవా కార్యక్రమాలు విశేష కృషిని గుర్తించి... వారు ఈ పురస్కరానికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో జాతీయ వినియోగ దారుల మండలి అధ్యక్షులు మంధాడి కృష్ణ రెడ్డి,మహేందర్ రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి లో 58 ధరఖాస్తులు

-చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి..

-క్షయ వ్యాధి నిర్ములనకై ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి...

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి ప్రజల నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందరు ప్రజా సమస్యలను తీర్చటంలో మంచిగా విధులు నిర్వహిస్తున్నారని ఇలాగే ఎల్లపుడు విధులు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి లో భూ సమస్యలకి సంబంధించి 22 దరఖాస్తులు,డి ఆర్ డి ఎ కి 9 ధరఖాస్తులు, పంచాయతీ రాజ్ శాఖకి 6 ధరఖాస్తులు మిగిలిన 21ధరఖాస్తులు వివిధ శాఖలకి సంబందించి వచ్చాయని మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయని తదుపరి పరిశీలనకై అర్జీలను సంబంధిత అధికారులకి అందజేశారు.ప్రపంచ క్షయ దినోత్సవం సందర్బంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నిక్షయ్ సివిర్ లో భాగంగా డిసెంబర్ 7 నుండి మార్చి 17 వరకు జరిగిన 100 రోజుల కార్యక్రమంలో దుర్భలమైన స్థితిలో ఉన్న 1,03,655 మందికి గాను 1,13,961 మందికి స్క్రీనింగ్ టెస్ట్ లు చేశామని అందులో 17838 అనుమానతులను గుర్తించి %శ% రే ద్వారా, %చీూుూ% ద్వారా టెస్ట్ లు చేసి 491 మందిని టి బి రోగులను గుర్తించామని ఇప్పటి వరకు జిల్లాలో నెలకి రూ.1000 చొప్పున 6 నెలలకి రూ. 6000 లను 1911 మందికి రూ. 85,01,500 లబ్ధిదారుల అకౌంట్ లో వేయటం జరిగిందని 1983 మందికి న్యూట్రిషన్ కిట్లు అందజేశామని వారికి టాబ్లెట్స్ , న్యూట్రిషన్ కిట్స్ అందజేశామని చికిత్సను 6 నెలలు కొనసాగేలా ఆశవర్కర్లు, ఎ యన్ యమ్ లు, మెడికల్ అధికారులు తరుచుగా మాట్లాడాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి టి బి నుండి విముక్తి కల్పించి సూర్యాపేట జిల్లాను టి బి రహిత జిల్లాగా మార్చేందుకు వైద్యాశాఖ తో పాటు అన్ని శాఖ లు సమన్వయము చేసుకుంటూ ప్రజలలో అవగాహనా కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు.తదుపరి జాతీయ క్షయ నిర్మూలన ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరిచే చేపించారు.నిక్షయ్ సివిర్ కార్యక్రమం లో మంచిగా విధులు నిర్వహించిన 18-మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకి, 6-సీనియర్ ట్రీట్ మెంట్ సూపర్ వైజర్లకి, 3-సీనియర్ ల్యాబ్ సూపర్ వైజర్లకి,1-డిస్ట్రిక్ట్ ప్రైవేట్ పబ్లిక్ మేనేజ్మెంట్, 1-డేటా ఎంట్రీ ఆపరేటర్ కి స్టేట్ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిపికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి యమ్ హెచ్ ఓ అశోక్, డి పి ఓ యాదయ్య, డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు లత, శంకర్, జగదీశ్వర్ రెడ్డి,అధికారులు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఊరురా వాడవాడ నుండి సమస్యలపై కదిలిన గిరిజనులు..





-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టోకురు సర్పంచ్ కిల్లో మోస్య అధ్యక్షతన భారీగా ర్యాలీ మరియు ధర్నా..

-ముఖ్య అతిధిగా అనంతగిరి జడ్పిటిసి కామ్రేడ్ దీసారి గంగరాజు..

అక్షర విజేత అనంతగిరి:మండల కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో విన్నతుల వెలువ...

1)డోలీ మోతల ఆవాస ప్రాంతాలలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

2)మంజూరైన రోడ్డు నిర్మాణాలకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు మంజూరు చేయాలి.

3)ఫారెస్ట్ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.

4)నీటి కొరతతో ఉన్న అని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలి.

5)బొర్రా గేటువలస నుంచి వయ్యా కోనాపురం,కిత్తలంగి,కరాయిగుడ మీదుగా తోటవలస జంక్షన్ వరకు 13 కి. మీ. రోడ్డు మరమ్మత్తు చెయ్యాలి.

6)అర్హులందరికీ గృహాలు మంజూరు చేసి,ఒక్కొక్క లబ్దిదారులకు ఇల్లు కట్టుకొనుటకు 10 లక్షల రూపాయలు చెల్లించాలని

మండల అధికారులు ఎంపిడిఓ ఎ.వి.వి.కుమార్, తహశీల్దార్ వి మాణిక్యం,రేంజర్ అధికారి ఆర్ రాజాబాబు లకు విన్నతి పత్రాలు ఇచ్చారు.ఈ సందర్భంగా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ అనంతగిరి మండలంలో ఉన్న మారుమూల గిరిజన గ్రామాల్లో రోడ్లు మంజూరు చేయాలని,మంజూరైన రోడ్డు నిర్మాణాలకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు అనుమతులు మంజూరు చేయాలని పినకోట పంచాయితీ తట్టబుడి సిందులపాడు,పెద్ద బురుగ సొలొబోంగు,వలసలగరు,చింతపాక వరకు 16 కోట్ల 67 లక్షలు మంజూరైన రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతులు మంజూరు చేయాలని,బలగరువు వయ్యా గుమ్మంతి,కరకవలస,రాచకీలం 8 కోట్లతో మంజూరైన ప్రారంభానికి నోచుకోలేదు.గుమ్మ పంచాయితీ కళ్యాణ్ గుమ్మి,కడరేవు కర్రిగోడ రోడ్లకు ఫారెస్ట్ అనుమతులు మంజూరు చేయాలని మండల పరిధిలోని గిరిజనులు అందరికీ ఫారెస్ట్ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతగిరి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రేంజర్ స్పందిస్తూ నా పరిధిలో గల రోడ్డు అనుమతులు,ఫారెస్ట్ పట్టాలు సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారు.కొండిభ పంచాయితీ నడిమివలస,దుంబ్రివలస పివీటిజి గ్రామాల్లో మంచినీటి సమస్య , రోడ్డు సమస్యలు పరిష్కారం చేయాలని ఎంపిడిఓ కార్యాలయంలో మండల అధికారులకు డిమాండ్ చేశారు.మండలంలో మంజూరైన బీటీ రోడ్లు ప్రారంభించాలని, అర్హులందరికీ గృహాలు మంజూరు చేయాలని,ఒక్కొక్క లబ్దిదారులకు ఇల్లు కట్టుకొనుటకు 10,0000 లక్షలు చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ సోమెల రూతు,వేంగడ మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు, సిపిఎం పార్టీ మండల నాయకులు గెమ్మెల దేవన్న,ఎన్ చిన్నగంగులు, మహిళా సంఘం నాయకురాలు దీసరి దేముడమ్మ,జన్ని దేవి,సిపిఎం నాయకులు జన్ని భీమన్న దొర,గెమ్మెల భీమరాజు,సాగర రాజు,పాంగి పొయు,రాప రాజారావు,నందుల రాజారావు,పాడి లక్ష్మణరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలే బాలాజీ ఆసుపత్రి స్పెషల్

-మహిళకు శస్త్రచికిత్సతో కిడ్నీ తొలగింపు

- ఆపరేషన్ సక్సెస్పై సంతోషం వ్యక్తం చేసిన డా.సంపత్ కుమార్

అక్షర విజేత, తాండూరు

తాండూరు పట్టణం శ్రీ బాలాజీ ఆసుపత్రిలో అరుదైన కిడ్నీ ఆపరేషన్ జరిగింది. ఓ మహిళ నొప్పితో బాధపడుతుండగా ఆసుపత్రి వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా కిడ్నిని తొలగించారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. యాలాల మండలం దుబ్బతాండాకు చెందిన బాబ్యా నాయక్ భార్య పుత్లీబాయి గత 9 ఏండ్లుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెకు కిడ్నీలో రాళ్లు, తదితర సమస్యలు ఉండడంతో మెరుగైన చికిత్స కోసం పలుమార్లు హైదరాబాద్లో పలు ప్రైవేటు ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా చూపించినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల పుత్లీబాయి ఆరోగ్యం మరింత క్షీణించి పోవడంతో కుటుంబ సభ్యులు తాండూరులోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోంకు తీసుకవచ్చారు. ఆసుపత్రి అధినేత డా. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పుత్లీబాయికి మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి వైద్య నిపుణులకు చూపించగా కిడ్నీ పనితీరు సక్రమంగా లేక బాధపడుతున్నట్లు గుర్తించారు. సోమవారం ఆసుపత్రిలో పుత్లీబాయికి డా. రణధీర్, డా. అనీష్, డా. ఆగధ, డా. నాగదివ్యలు, మహబూబ్ లు సమక్షంలో శస్త్రచికిత్స చేసి కిడ్నీని తొలగించారు. సుమారు 3గంటల పాటు వైద్యులు శ్రమించి ఈ అరుదైన శస్త్రచికిత్స చేశారు. ఆసుపత్రిలో ఆపరేషన్ సక్సెస్ కావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. శస్త్రచికిత్స అనంతరం పుత్లీబాయి ఆరోగ్యంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మరోవైపు బాలాజీ ఆసుపత్రిలో ప్రతి. రోజూ మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని డా. సంపత్ కుమార్ తెలిపారు. హైదరాబాద్లో కూడా జరగని శస్త్రచికిత్స పుత్లీబాయికి బాలాజీ ఆసుపత్రిలో నిర్వహించడం విశేషమని పేర్కొన్నారు.



# మతోన్మాద శక్తుల నుండి దేశాన్ని కాపాడాలి









**-ఏప్రిల్ 2 నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర**

**-గ్రామ గ్రామానికి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను తీసుకొని వెళ్లా**

**-ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**-హ్యాండిక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్**

**-తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**

**-వ్యవసాయ, రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**

**-సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ జిల్లా సన్నాహక సమావేశం**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

దేశ స్వతంత్ర పోరాటం నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం , మతోన్మాద శక్తుల నుండి భారత దేశాన్ని కాపాడుకోవడానికి, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితం కావాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, హ్యాండిక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు, సత్యనారాయణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య,వ్యవసాయ రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు సోమవారం నాడు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ జిల్లా సన్నహాక సమావేశంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి , ఆర్ ఎస్ ఎస్ లు తమ మతోన్మాద ఎజెండాను అమలు చేయడానికి హిందుత్వ భావజాలం, మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. బిజెపి , ఆర్ ఎస్ ఎస్ లు మైనారిటీ లు, దళితులు, ఆదివాసిలపై దాడులకు పాల్పడుతూ దేశంలో భయానక వాతావరణం స్రష్టిస్తున్నాయని అన్నారు. భారతదేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యంగ పరిరక్షణ కోసం, శాంతి, అహింసా సిద్ధాంతం వ్యాప్తి చేస్తూ ఎఐసిసి నాయకులు, భావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 4000 కిలోమీటర్ల భారత జోడో పాదయాత్ర నిర్వహించారని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మైనారిటీ ల దుకాణాలను బుల్ డోజర్లతో కూల్చి వేస్తున్నారని వారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర లు చేసి మహాత్మా గాంధీ,అంబేద్కర్ ల ఆలోచనా విధానం, సెక్యులరిజం, భావజాలాన్ని ప్రజలకు వివరించాలని, మనువాద సిద్ధాంతం పై పోరాటం చేయాలని అన్నారు.

# ప్రతి మండలంలో మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ప్రతి మండలంలో ఒక మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు మహిళ, శిశు, దివ్యాంగుల వయేవృద్ధుల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో ఒక మౌడల్ అంగన్వాడి కేంద్రం ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ప్రత్యేక నూతన ప్రీ స్కూల్ సిలబస్ ప్రకారం చెబుతున్నారా లేదా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిడిపిఓలు చేయవలసిన సంక్షేమ, విమెన్ వెల్ఫేర్ పై పలు సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, రిపేర్లు తొందరగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ కొరకు ప్రతిపాదనలు రెడీ చేయాలని తెలిపారు. ట్రాన్జెండర్స్ కి వారి యొక్క జీవన విధానం మెరుగుపరచడానికి వారితో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.శ్యామ్, మేమ్ పిల్లలను సూపర్వైజర్స్ తప్పక పరిశీలించాలని తెలిపారు. వరకట్నం వేధింపులు, కిడ్నాప్లు మహిళలకు సంబంధించిన




ఎలాంటి సంఘటనలు జరిగిన అక్కడకు మహిళ సాధికారిక అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే నరసింహారావు సిడిపిఓలు, ఎసిడి పిఓ, డిసిపిఓ, సఖి సిఏ, ఎఫ్ఆర్ఓ ,సంకల్ప కోఆర్డినేటర్లు, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందుగానే గుర్తిస్తే టీబీ వ్యాధిని నివారించవచ్చు





**-వెన్నెల హాస్పటల్ డాక్టర్ మామిడి నరేష్**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

టీబీ వ్యాధిని ముందుగానే గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చు అని వెన్నెల హాస్పటల్ డాక్టర్ మామిడి నరేష్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం గాంధీ బొమ్మ సమీపంలో వెన్నెల హాస్పటల్ ఆధ్వర్యంలో వరల్డ్ టీవీ డే సందర్భంగా గాంధీ బొమ్మ దగ్గర నుండి సద్దలు చెరువు వరకు నిర్వహించిన టుకే రన్ లో వారు పాల్గొని మాట్లాడారు ప్రభుత్వం టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల వరకు ఖర్చు చేస్తుందని అన్నారు.టీబీ బ్యాక్టీరియా ప్రతి సంవత్సరం ఐదు లక్షల మందికి వ్యాపిస్తుందని ప్రతి నిమిషానికి ఒకరు చనిపోతున్నారని అన్నారు. రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, కఫ్ఫంలో రక్తం రావడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం తొందరగా అలిసిపోవడం, ఛాతిలో నొప్పి లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే హాస్పిటల్ లో టీబీ పరీక్షలు చేయించుకొని ప్రభుత్వ హాస్పిటల్లో వారికోసం ప్రత్యేక మెడిసిన్స్ తో పాటు ప్రభుత్వం వారికి 500 రూపాయలను కూడా ఇస్తుంది అని అన్నారు.టీవీ నిర్ధారణ అయితే నాలుగు నుండి ఆరు నెలల వరకు తగు జాగ్రత్తలు తీసుకొని మెడిసిన్స్ వాడితే టీబి నివారణ జరుగుతుందని తెలిపారు.ఇది ఎక్కువగా సామాన్య ప్రజలకు వ్యాపిస్తుందని అని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు.టుకే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ భయ్యా దయాకర్, భయ్యా



నారాయణ, నాగరాజు, శ్రీకర్, చైతన్య, బాబి, రియాజ్, వంశీ, మాధురి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ స్కూల్ ప్రతిభ చూపించిన విద్యార్థులు

**-వెన్నెల ఆసుపత్రి వైద్యులు నరేష్ మామిడి**

**- విద్యార్థులకు పోటీలు**

**-ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా**

**- వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో 2కె మార్తాన్ రన్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట: క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ వ్యాధి పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని వెన్నెల ఆసుపత్రి వైద్యులు నరేష్ మామిడి అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం టీబీ వ్యాధి ని అరికడదాం దేశాన్ని కాపాడుదాం అనే నినాదంతో వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎంజీ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు 2కె మార్తాన్ రన్ వెన్నెల ఆసుపత్రి వైద్యులు నరేష్ మామిడి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్యులోసిస్ బ్యాక్టీరియా వలన వ్యాధి సంక్రమిస్తుందని దీనివల్ల 5 లక్షల మంది ఇన్ఫెక్షన్స్ సోకి సంవత్సరానికి లక్ష మంది దేశవ్యాప్తంగా మరణిస్తున్నారని తెలిపారు. రెండు వారాలకు తగ్గకుండా దగ్గు, ఆయాసం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, తరచుగా జ్వరం రావడం, తగ్గినప్పుడు రక్తం కారటం, వలన ఈ వ్యాధి లక్షణాలు ఉండటం వలన క్షయ వ్యాధిగా నిర్ధారించవచ్చు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కోట్లు క్షయ వ్యాధికి సంబంధించి బడ్జెట్లో కేటాయిస్తుందని, పోషకార లోపం బారిన పడి క్షయ వ్యాధికి గురైన వారికి బ్యాంక్ ఖాతాలో 500 రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందని క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. పురాతన కాలంలో ఈ వ్యాధి సంక్రమించేదని కానీ ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రాకెట్లు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానం పెరిగిన ఈ కాలంలో ప్రస్తుతం క్షయ వ్యాప్తి చెందటం బాధాకరమని అన్నారు. దేశంలో నిమిషానికి ఒకరు క్షయ వ్యాధి బారిన పడి చనిపోతున్నారని దీని నిర్ములకు ప్రభుత్వాలు కూడా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని క్షయ వ్యాధి బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో సి పి ఆర్ పై, గర్భాశయ క్యాన్సర్ పై, మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని తెలిపారు. క్షయ వ్యాధిపై వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన ఇంగ్లీష్ మీడియం పోటీల్లో ప్రథమ బహుమతి ఏనుభాముల జడ్.పి.హెచ్.ఎస్ 3,000 రూపాయలు, ద్వితీయ బహుమతి అక్షర కాన్సెప్ట్ స్కూల్ 2000రూపాయలు, తృతీయ బహుమతి రామన్ కాన్సెప్ట్ స్కూల్, మాంటిస్సోరి స్కూల్ బహుమతులు 1,000, రూపాయలు, తెలుగు మీడియంలో ఎం ఏ ఎం జడ్పీహెచ్ఎస్ ప్రథమ డి సాయిరాం ఇంగ్లీష్ మీడియం కే నాగజ్యోతి తెలుగు మీడియం బహుమతి, సూర్యాపేట జడ్పిహెచ్ఎస్ ద్వితీయ బహుమతి, సిద్ధార్థ హై స్కూల్ తృతీయ బహుమతులను.

20 మంది విద్యార్థిని, విద్యార్థులకు కన్సోలేషన్, సీల్డ్ మెమొంటో పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను. అందజేశారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు భయ్య నారాయణ యాదవ్, భయ్యా దయాకర్ యాదవ్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ లు సురేష్ సారగండ్ల శ్రీనివాస్, పర్యావరణ ఇంజనీర్ శివ ప్రసాద్, సురేష్, యోగ గురువు నాగేశ్వరరావు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్, వెన్నెల ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల ఆత్మగౌరవమైన పాట



గిరిజనులు అడవినే తల్లిగా తండ్రిగా భావిస్తూ, చెట్టూచేమనే తోబుట్టువులుగా అనుకుంటూ, పండో, ఫలమో తింటూ బతుకులు వెళ్లదీసే అమాయక ప్రజలు. నిరక్షరాస్యతలోనే మగ్గి, చీకటిలోనే వారి జీవితాలు ముగిసిపోతున్నాయని కుమిలిపోయే దీనులు వాళ్ళు. అలాంటి గిరిజన బిడ్డలకు తమ విలువేంటో, తమ శక్తేంటో తెలిపే గొప్ప పాటను వరంగల్ శ్రీనివాస్ రాశాడు. 2000 సం.లో డా.దాసరి నారాయణరావు దర్శకత్వంలో వచ్చిన 'అడవిచుక్క' సినిమాలోని ఆ పాటనిపుడు పరిశీలిద్దాం.వరంగల్ శ్రీనివాస్ పోటెత్తే కడలి కెరటాల్లాంటి ఉజ్జ్వలమైన ఉద్యమగీతాలు రాసిన కవి.. భావావేశమున్న కవి. 'అడవిచుక్క' సినిమాలో ఆయన రాసిన ఈ పాట అడవిబిడ్డలకు ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంది. వారిలో గొప్ప చైతన్యాన్ని రగిలిస్తుంది.

అడవిబిడ్డలంతా తమకు చదువులేదని, తమను ఎవరూ గౌరవించరని, దిక్కులేని దీనజనులుగా వారి బతుకులు ముగిసి పోవాల్సిందేనని కుమిలిపోతుంటారు. అడవుల్లోనే ఉంటూ అనాగరికంగా బతుకుతున్నామని, సాటి మనుషులుగా కూడా గుర్తింపబడడం లేదని బాధపడుతుంటారు. అలాంటి సందర్భంలో వచ్చే ఈ పాట వారికి ఎంతో ఉత్తేజాన్నిస్తుంది.మీరు పేదవాళ్ళని ఎవరన్నారు. గతిలేని బతుకులు మీవని ఎవరు చెప్పారు. నిజానికి గొప్ప సంపద ఉన్న ధనవంతులు మీరు. మీ చుట్టూ ఉన్న అటవీ సంపద అంతా తరతరాలకు తరిగిపోని నిధులు.. నగరాల్లో బతుకుతున్న జనాలంతా మీ అటవీసంపద పెట్టిన భిక్ష వల్లనే బతుకుతున్నారు. వాళ్ళు నివసిస్తున్న మిద్దెలు, మేడలు అటవీసంపదను దోచుకుని కట్టినవేనని సినిమాలో గిరిజనులనుద్దేశించి హీరో చెబుతుంటాడు.ఈ అడవిలో ఉన్న ప్రతి చెట్టు మీదే.. ఆ చెట్టుకు కాసిన కాయా మీదే.. ఎండిపోయి విరిగిపోయి రాలిపడిన ప్రతి పుల్ల కూడా మీదే.. ఈ అడవిలోని కొండా కోనా, పారే వాగూ, ప్రతి మూలమలుపు మీవే.. గూడెం మీదే.. గుడిసె మీదే.. పల్లెలు, పాటలు.. ఒక్కటేమిటి ఇవన్నీ కలిసి కళకళలాడే అడవి అంతా మీ సొత్తు. అది మీకు మాత్రమే దక్కిన ఆస్తి.. ఈ విషయాన్ని గ్రహించండి అని చెబుతున్నాడు.

కొండమల్లెచెట్టు మీదే.. ఆ పువ్వులు.. పువ్వుల గుబాళింపూ మీదే.. కొమ్మల్లోని కోయిలమ్మ పాడే కమ్మనిపాటలు మీవే.. ఇరికిపండ్లు, ఇప్పచెట్ల పూలు, గునుగు చెట్ల ఆకు, తుమ్మ చెట్టు బంకమీది. ఇవన్నీ మీవే.. ఈ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడానికి ఎక్కడెక్కడి నుంచో, మహానగరాల నుంచి కూడా యాత్రికులు వస్తారు. కాని మీరు ఆ ప్రకృతి సంపద మధ్యనే, సౌందర్యాల మధ్యనే బతుకుతుంటారు. ఏ రకంగా పోల్చి చూసుకున్నా నాగరికులకంటే మీరే గొప్ప ఆస్తిపరులు కదా.. గమనించండని వాళ్ళకు తెలియజేస్తాడు హీరో.గిరిజన వీరుడు కొమురంభీం వారసులు మీరు. అణచివేయబడ్డ వారికి ఎదురుతిరిగి తన సత్తా చాటిన అమరవీరుడాయన. అలాంటి యోధుని వారసత్వం మీది. పోరులో పంజా విసిరి దూకిన ఇంద్రవెల్లి వీరుల అమరత్వం మీదే%ఔ% అంటూ గిరిజనులకు వాళ్ళ గొప్పతనాన్ని తెలియజేస్తూ, గిరిజనవీరులను స్మరిస్తాడు.

నగరాల్లో ఉన్న జనాలకు జబ్బులు వస్తే ఇంగ్లీష్ మందులు కూడా తగ్గించని రోగాలను మీ అడవుల్లో ఉన్న మూలికలు తగ్గిస్తాయి. వనమూలికలతో ఎలాంటి పెద్ద జబ్బులనైనా నయం చేయవచ్చు. అది మీరు మాత్రమే చేయగల వైద్యం. వనదేవత మీకు మాత్రమే ఇచ్చిన వరం. మీరు మాత్రమే వ్యవసాయం చేసుకునే భూమిని, మీకు మాత్రమే సొంతమైన భూమిని ఎవడో వచ్చి ఈ భూమి నాదంటే మీరు ఎలా ఊరుకుంటారు. నేనూ అడవిబిడ్డనే అని మాయమాటలు చెప్పి ప్రగల్భాలు పలికితే మీరెలా ఊరుకుంటారంటూ.. అక్కడికి వచ్చి గిరిజనుల భూముల్ని స్వాధీనం చేసుకునే వారిని దృష్టిలో ఉంచుకుని హీరో ఈ మాటలు చెబుతుంటాడు. గిరిజనులకు తమ హక్కులను తెలియజేస్తాడు.

అవినీతిపరులకు, దొంగనాయకులకు అడవిపై హక్కు ఎలా ఉంటుంది? ఈ భూమికి వాళ్ళు పట్టాదారులెలా అవుతారు? ఈ అడవిపై పూర్తి హక్కులు మీవి.. దుర్మార్గులను తరమండి. ఇక్కడి ఖనిజసంపదను విదేశాలకు ఎగుమతి చేయాలనుకునే కుట్రలకు తెరవేయండి. ఆంగ్లేయులను తరిమిన వీరులు మీరు. మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు వెంట నడిచిన ధీరులు మీరు.. అంటూ హీరో వాళ్ళను చైతన్యపరుస్తాడు..

గిరిజనుల ఆత్మగౌరవమై వెలిగిన పాట ఇది. అడవి సంపదను పాటలో అద్భుతంగా తెలియజేశాడు వరంగల్ శ్రీనివాస్.. ఇరికిపండ్లు, తుమ్మబంక, కొండలు, సెలయేళ్ళు, వాగులు, వరదలు.. ఇలా అడవి అణువణువును పాటలో ప్రతిఫలింపజేశాడు. ఈ పాట వింటుంటే గిరిజనుల జీవితాలు, అడవి వాతావరణం మన కళ్ళముందు కదులుతాయి.

**పాట:**

ఎవరు అన్నారమ్మా మిమ్ము..గరీబోళ్ళని/ ఎవరు చెప్పారమ్మ మీకు గతి లేనోళ్ళని/ ప్రతి చెట్టుకు కాసిన కాయ మీది/ ఎండి విరిగిన ప్రతి పుల్ల మీది/ కొండా కోన వాగు వంక/ గూడెంగుడిసె పల్లె పాట/ కలిసి వెరసి అడవే మీదమ్మ/ ఈ అడవి మీద హక్కే మీదమ్మా/ కొండా మల్లె చెట్టు/ ఆ కొమ్మమీది పూలు.. మీవే మీవే మీవే/ కొమ్మల్లో కోయిలమ్మ/ ఆ కోయిలమ్మ నోట పాట/ మీవే మీవే మీవే.మీవే%ఔ

%ఇప్పచెట్ల ఇప్పపూలు/ ఇరికి చెట్ల మీది పళ్ళు/ గునుగుచెట్ల మీది ఆకు/ తుమ్మ చెట్ల మీది బంక/ కొమరం భీము వారసులే మీరు/ ఇంద్రవల్లి పోరు వీరులు మీరమ్మ/ వనమే చెప్పిందమ్మా ఆ మూలికల వైద్యం/ జూల. జూల..జూల జూల../ వరమే ఇచ్చిందమ్మా/ ఆ పోడు బీడు సేద్యం/ అడవిలోన పుట్టనోడు/ ఎట్ట అయ్యే పట్టా దారు/ కోయ జాతి బిడ్డ నంటూ/ మాయ చేసినాడు వాడు/ అడవి మీద హక్కు దారులు మీరమ్మ/ తెల్లోడిని తరిమిన/ తొలివీరులు మీరమ్మా..





# ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు







## -అర్హులకి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
## -కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి నిరుపేదలకు సొంతింటి కలను నిజం
## -బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం.
## -రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటేడ్ స్కూల్ నిర్మాణం
## -పట్టణంలో రూ.500కోట్లతో అండర్ డ్రైనేజీ వ్యవస్థ
## - తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

అక్షర,విజేత తాండూరు

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేస్తూ ఇందిరమ్మ పథకం కింద ఇండ్లను మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణం కోడంగల్ రోడ్డు మార్గంలోని ఎస్వీఆర్ గార్డెన్ లో ఇందిరమ్మ కమీటీలతో సమావేశం జరిగింది.ఈసమావేశానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో నిరు పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ పథకం కింద అర్హులైన పేదలకు ఇంటిని మంజూరు చేయడం సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500ల ఇండ్లను మంజూరు చేసిందని, ప్రతి మండలానికి ఒక పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసి 2. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటిలు కీలకంగా పనిచేయాలన్నారు. పార్టీ కార్యకర్తలు, నేతలు సమన్వయంతో కలిసి -పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికతో పాటు గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులకు రూ.21 వేల రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడంతో పాటు మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ బడ్జెట్ లో కూడా సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు కులగణన చేపట్టిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణతో ఆయా వర్గాలకు సామాజిక న్యాయం చేస్తుందని అన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసేందుకు దృష్టి సారిస్తుందన్నారు. అంతేకాకుండా తాండూరులో అన్ని గ్రామాలకు, తాండాలకు రోడ్ల నిర్మాణం, సీసీ డ్రైన్లు నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. త్వరలోనే రూ.200ల కోట్లతో ఇంటిగ్రేటేడ్ స్కూల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అతిత్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. తాండూలోరు గొల్ల చెరువు, చిలుకవాగు ప్రక్షాళన చేపట్టి వరద ముప్పును తీరుస్తామన్నారు.అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు ఎం.రమేష్ మహారాజ్, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, కోట్ పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్. మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్నె నాగప్ప, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మురళీ గౌడ్, భీప్ప, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాల గ్రామంలో మెంచు చక్రయ్య గౌడ్ హత్య కేసులో 13 మంది నిందితుల అరెస్ట్.

## - జిల్లా పోలీసు కార్యలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశం లో నింధితుల అరెస్ట్ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ఈనెల 17 వ తేదీన నూతనకల్ పోలీస్ స్టేషన్ పరిధి మిర్యాల గ్రామంలో జరిగిన మెంచు చక్రయ్య గౌడ్ హత్యకు సంభందించి 13 మంధిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని జిల్లా ఎస్పీ నరసింహ చెప్పారు. సూర్యాపేట డి.ఎస్.పి రవి, తుంగతుర్తి సర్కిల్ సిఐ శ్రీను, నూతనకల్ ఎస్సై మహేందరనాథ్ లతో కలిసి జిల్లా పోలీసు కార్యలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీన నుతనకల్ మండలం మిర్యాల గ్రామంలో సాయంత్రం సమయంలో సుమారు 4:30 నుండి 5 గంటల సమయంలో గ్రామ పెద్ద గా ఉన్న మెంచు చక్రయ్య గౌడ్ ను అదే గ్రామానికి చెందిన దుండగులు కర్రలు, మారణ ఆయుధాలతో దాడి చేసి అత్యంత పాశవికంగా హత్యచేయడం జరిగినదన్నారు. దీనిపై నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు హత్యకేసు నమోదు చేశాం అని, దీనికి సంభందించి సూర్యాపేట జిల్లా పోలీసులు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు చాలా సీరియస్ గా తీసుకోవడం జరిగినదని వివరించారు. దీనిలో భాగంగా నేరానికి పాల్పడిన వారిని పట్టుకోవడం కోసం ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేయడం జరిగినదని చెప్పారు. మార్చి 24న ఉదయం తుంగతుర్తి పరిధిలో వాహనాలు తనికి చేస్తుండగా మెంచు చక్రయ్య హత్యలో పాల్గొన్న వ్యక్తి ని, హత్యకు కుట్ర పన్నిన సొంత కుటుంభ సబ్యులైన అల్లుడు %ూా%1 కనకటి వెంకన్న ఏ వెంకటేశ్వర్లు, వెంకన్న భార్య %ూా%-20 సునీత తో కలిపి మొత్తం 13 మందిని ఆధుపులోకి తీసుకోవడం జరిగినదన్నారు. వీరిని విచారించగా హత్యకు ఎలా పథకం పన్నారు, ఎలా హత్య చేశారు అనేది స్వచ్ఛందంగా ఒప్పుకున్నారని వెల్లడించారని, దీనిని కేసు దర్యాప్తు లో నమోదు చేయడం జరిగినదన్నారు. ప్రదానంగా ఈనెల 13 వ తేదీన గ్రామ బొడ్డురాయి మహెూత్సవం సందర్భంగా అందరూ కలిసి చక్రయ్య హత్యకు పన్నాగం పన్నారని, గ్రామంలో అన్నీ కార్యకలాపాల్లో చక్రయ్య ఆదిపత్యం కొనసాగుతున్నదని, మనకు అడ్డువస్తున్నాడు అని అడ్డుతప్పించాలని నిర్ణయించుకున్నారన్నారు. మిర్యాల గ్రామానికి చెందిన చక్రయ్య గత 30, 40 సంవత్సరాలుగా గ్రామంలో గ్రామ పెద్దగా చలామణి అవుతూ గ్రామ సర్పంచి గా పని చేశాడని, తన మూడవ కూతురుని కూడా సర్పంచ్ చేసినారని, అల్లుడు కనకటి వెంకన్న ను పిఏసిఎస్ చైర్మెన్ చేశారని, ఒక కుటుంబ సబ్యులుగా కలిసి ఉంటూ, కనకటి వెంకన్న పిఏసిఎస్ చైర్మెన్ అయిన్నప్పటి నుండి వెంకన్న నూతనకల్ మండలంలో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాడన్నారు. గ్రామంలో మెంచు చక్రయ్య ఆదిపత్యం ఉండడం వెంకన్న వర్గీయులు సహించలేక పోయారని, వ్యతిరేకంగా ఒక గ్రూపు గా ఏర్పడ్డారని, ఇలా వారి మధ్య మనస్పర్థలు కొనసాగుతున్నాయని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం 2023 సంవత్సరంలో మెంచు చక్రయ్య కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాడని, 2024 సం.లో కనకటి వెంకన్న కాంగ్రెస్ లోకి వచ్చారని, అయినప్పటికి చక్రయ్య ఆధిపత్యం కొంసాగిస్తున్న చక్రయ్యను అడ్డు తొలగించాలని నిర్ణయించుకున్నారని ఎస్పీ చెప్పారు. ఈ నెల 13 వతేదీన జరిగిన బొడ్రాయి ఉత్సవాలు




దీనికి ఆజ్యం పోశాయని, గతంలో చూస్తే గతంలో %ూా%1 కనకటి వెంకన్న ఆధీనంలో ఉత్సవాలు జరిగేవని, చక్రయ్య ఈ సారి ఉత్సవాలను తన అధ్వర్యంలో జరపాలని బహిరంగంగా ప్రకటించిన విషయాన్ని తట్టుకోలేక చక్రయ్యను అడ్డుతొలగించాలని కనకటి వెంకన్న గ్రూప్ సబ్యులు అందరినీ పురమాయించి మీరు ప్రత్యక్షంగా పాల్గొనాలని, పరోక్షంగా సహకారం అందిస్తానని వెంకన్న తెలిపారని చెప్పారు. ఏ1, తన కుటుంబ సభ్యులు, తన అనుచరులతో తన మామ మృతుడు మెంచు చక్రయ్యను చంపడానికి తన ఇంటి వద్ద పథకం పన్ని తన పథకం లో భాగంగా మార్చి 17న తన అనుచరులైన 1) కనకటి శ్రవణ్ 2) కనకటి లింగయ్య 3) కనకటి ఉప్పలయ్య 4) కనకటి శ్రీకాంత్ 5) గంధసిరి వెంకటేష్ 6) పెద్దింటి మధు 7) పెద్దింటి గణేష్ లను పురమాయించి ప్రతిరోజూ తన వ్యవసాయ పొలానికి వెళ్ళి వస్తున్న చక్రయ్యను అడ్డగించి ఆయుధాలు, వెదురు కర్రలతో అతి కిరాతకంగా హత్య చేశారని, ఇది అంతా దూరంగా చెట్ల పొదల్లో ఉండి గమనిస్తున్న కనకటి వెంకన్న, చక్రయ్య చనిపోయాడు అని నిర్ధారించుకుని అక్కడి నుండి అందరూ పారిపోయారన్నారు. నేరం చేసేటప్పుడు మొబైల్ ఫోన్స్ వాడితే దొరికిపోతామని గ్రహించి ఫోన్ లు అన్నీ స్విచాఫ్ చేసి కొత్త ఫోన్ లు, కొత్త నంబర్ లు తీసుకుని నేరానికి పాల్పడ్డారని, తెలిసిన నంబర్లు పేపర్ మీదరాసుకున్నారని, నంబర్లు రాసిన పేపర్లను స్వాదినం చేసుకున్నాం అని ఎస్పీ తెలిపారు.మిర్యాల గ్రామంలో మంచి వాతావరణం నెలకొల్పడం కోసం పోలీసు ఉన్న అధికారులు, జిల్లా పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగినదని, ఈ కేసులో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారిని ఎవరిని వదిలిపెట్టకుండా అందరిపై కచ్చితమైన ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తుని పారదర్శకంగా చేస్తూ అందరికీ కఠినమైన శిక్షలు పడే లాగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని, ఈ మధ్యకాలంలో గమనించినట్లయితే చాలావరకు హత్య కేసుల్లో జీవిత ఖైదు, ఉరిశిక్షలు పడుతున్నాయని, దీనికి సంభందించి ప్రత్యక్ష నిందితులను కస్టడీ పిటిషన్ వేసి కస్టడీలోకి తీసుకుని దర్యాప్తు చేశామని, త్వరితగతిన ఫాస్ట్ ట్రాక్ లో శిక్ష పడేలా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుని త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు. ఈ కేసులో బాగా పని చేసి నేరస్తులను పట్టుకోవడం కృషి చేసిన అందరికీ రివార్డ్స్ అందించాం అన్నారు. ఇట్టి కేసు ఛేదించడము సమర్దవంతంగా పని చేసిన సూర్యపేట డీఎస్పీ జి రవి, తుంగతుర్తి సీఐ డి. శ్రీను, నూతనకల్ ఎస్సై ఐ. మహేంద్రనాథ్, మద్దిరాల ఎస్ఐ ఎం. వీరయ్య, తుంగతుర్తి ఎస్సై ఆర్. క్రాంతి కుమార్, నూతనకల్ పోలీసు స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.